11th Year Anniversary

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 51 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ శుక్రవారం 2 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 51 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD FRI 2 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## తెలంగాణలో రికార్డు స్థాయిలో
# మద్యం విక్రయాలు

- డిసెంబర్ చివరి మూడు రోజుల్లో రూ.1.000 కోట్ల మద్యం విక్రయాలు
- చివరి మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు
- డిసెంబర్ 30న రూ.520 కోట్ల అమ్మకాలు





**హైదరాబాద్ పెన్ పవర్:**నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి. డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో కలిపి మూడు రోజుల్లోనే సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్ముడైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఆరు రోజుల్లో మొత్తం రూ.1,350 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న రికార్డు స్థాయిలో రూ.520 కోట్ల అమ్మకాలు జరగగా, 31న రూ.370 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. తెలంగాణలో డిసెంబర్ మొదటి పదిహేను రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా కూడా మద్యం విక్రయాలు అధికంగా జరిగాయి. డిసెంబర్ నెలలో నూతన సంవత్సర వేడుకలతో పాటు పంచాయతీ ఎన్నికలు కూడా ఉండటంతో 2024 డిసెంబర్‌తో పోలిస్తే మద్యం విక్రయాలు రూ.1,349 కోట్లు అధికంగా జరిగాయి.

---

## మళ్లీ అలాంటి పరిస్థితులు తెలంగాణలో కనిపిస్తున్నాయి



- క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదన్న కేటీఆర్
- రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆందోళన
- తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా శాశ్వతమని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

---

### కుట్రదారుల ముసుగులు
## తొలగిపోయాయి
### యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్



- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన
- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా

వివరాలు 2లో..

---

### కొత్త సంవత్సరంలో బిగ్ షాక్..
## రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

- 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను పెంచిన చమురు కంపెనీలు
- గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర యథాతథం
- భారీగా తగ్గిన విమాన జెట్ ఫ్యూయల్ ధర



**హైదరాబాద్ పెన్ పవర్:**నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు చమురు కంపెనీలు షాక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. అయితే, ఈ పెరుగుదల

వివరాలు 2లో..

---

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...
# వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్‌ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైసీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత



వివరాలు 2లో..

---

## దేశం అందరిదీ.. కులమతాలకు
# అతీతంగా ఉండాలి

- సామాజిక సామరస్యంపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు
- డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు



వివరాలు 2లో..

---

### అత్యాధునిక హంగులతో
## వందే భారత్ స్లీపర్..
తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!



- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని

వివరాలు 2లో..

---

# కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

### సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్



వివరాలు 2లో..

- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శ
- తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం సంస్కారహీనమని ఫైర్
- కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారనడం పచ్చి అబద్ధమన్న హరీశ్
- గోదావరి జలాలను ఏపీకి దొచిపెట్టేందుకే రహస్య కమిటీ వేశారని ఆరోపణ
- పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు తేలేకపోయారని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజం

---

### మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ
## రాళ్లతో కొట్టి చంపుతారు



- రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్
- గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ
- కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్
- 'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం
- జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం

వివరాలు 2లో..

---

## ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



- భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు
- రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం

**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ–టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### రీ ఎంట్రీ ఏ పార్టీ నుంచి?

వైసీపీ టిక్కెట్ కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం కనిపిస్తుంది. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. తమ కుటుంబం తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని గురునాథ రెడ్డి ప్రకటించడం ఇప్పుడు అనంతపురం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల్లోకి తిరిగి రీ ఎంట్రీకి ఆయన సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. గత కొన్ని దఫాలుగా పోటీకి దూరంగా ఉన్న గురునాథ రెడ్డి ఈ సారి మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు.

**వైఎస్ హయాంలో...**

రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి బి. గురునాథరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన తన సోదరుడు బి. నారాయణ రెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో అనంతపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తొలిసారి శాసనసభకు ఎన్నికయ్యాడు. బి.గురునాథరెడ్డి వై.యస్. రాజశేఖరరెడ్డి కి అనుంగు శిష్యుడిగా పేరుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం 2012లో ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీని విడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

**వైసీపీ నుంచేనా...మరి ఇంకా ఏదైనా?**

తర్వాత 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో గురునాథరెడ్డి వైసీపీ తరపున పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు, ఆయన అనంతరం వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడిగా నియమితుడయ్యారు.గురునాథరెడ్డి 2017 నవంబర్ 30న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే టీడీపీలో తనకు తిరిగి ప్రాధాన్యత లభించకపోవడంతో గురునాథరెడ్డి అనంతరం 2018లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అయితే 2019, 2024 లో ఆయనకు వైసీపీ టిక్కెట్ దక్కలేదు. దీంతో ఈసారి ఆయన ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

## ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

ఆదేశించింది.ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన ఏఐ-357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన ఏఐ-358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ (ఎంఈఎల్)' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది.మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం (ఏఐ 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు."మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు."ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఆయనేనని ఘాటుగా విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నదీ జలాల పంపకాలు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బచావత్, బ్రిజేష్ ట్రిబ్యునళ్ల మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నీళ్లు-నిజాలు కార్యక్రమంలో కేసీఆర్, హరీశ్ రావులపై తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ తెలంగాణకు ఎంత మేలు చేశారో, కృష్ణా జలాల పునఃపంపిణీ సాధించి అంతే మేలు చేశారని, ఆయనను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడమా?**

సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించబోమని చెబుతూనే, మరోవైపు ఆయనను ముంబై ఉగ్రవాది కసబ్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి సంస్కారహీనతకు నిదర్శనమని హరీశ్ రావు మండిపడ్డారు. "ప్రాణాలకు తెగించి, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించిన మహనీయుడు కేసీఆర్. అలాంటి వ్యక్తిని కసబ్‌తో పోల్చిన మీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం తెలుసా? మీకు తెలిసిందల్లా అనాగరిక భాష, అసభ్య పదజాలం, బూతు ప్రసంగాలే" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కేసీఆర్‌ను, తనను ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని వ్యాఖ్యలు చేస్తూనే, మర్యాద పాటిస్తానని సుద్దులు చెప్పడం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. "ఆవు తోలు కప్పుకున్న తోడేలు మీరు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జలవివాదాలపై అబద్ధాల ప్రచారం**

కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని, అది పచ్చి అబద్ధమని హరీశ్ రావు కొట్టిపారేశారు. "కేసీఆర్ గారు 299 టీఎంసీలకు ఒప్పుకుంటే, రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే 811 టీఎంసీలను పునఃపంపిణీ చేయాలని కేంద్రానికి ఎందుకు లేఖ రాశారు? ఆనాడు మొత్తం నీటిలో 69 శాతం వాటా తెలంగాణకు దక్కాలని కేసీఆర్ డిమాండ్ చేసిన విషయం మీకు తెలియదా?" అని ప్రశ్నించారు.

కేంద్రం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లారని, బ్రిజేష్ ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు 50:50 నిష్పత్తిలో నీటి పంపిణీ జరపాలని 28 లేఖలు రాసి, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కేంద్రాన్ని నిలదీసిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. సెక్షన్ 3 ద్వారా కృష్ణా జలాల పునఃపంపిణీ చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడంతోనే సుప్రీంకోర్టు నుంచి కేసు వెనక్కి తీసుకున్న నిజాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని నిలదీశారు. ఈ మేరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశపు మినిట్స్‌ను ప్రదర్శిస్తూ, వాటిని చదువుకోవాలని రేవంత్‌కు సవాల్ విసిరారు.

**రహస్య కమిటీపై సూటి సమాధానమేది?**

పోలవరం, నల్లమలసాగర్ విషయంలో తాను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, రేవంత్ రెడ్డి డొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. "గోదావరి బేసిన్‌పై సుప్రీంకోర్టులో పోరాడుతామని చెబుతూనే, ఢిల్లీలో రహస్యంగా కమిటీ ఎందుకు వేశారు? ఆ విషయాన్ని ప్రజల నుంచి ఎందుకు దాచిపెట్టారు? కమిటీ వేయడమంటేనే ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి తలుపులు బార్లా తెరవడం" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

**అజ్ఞానంతో మాట్లాడుతున్నారు**

అన్ని నదుల నీళ్లు జూరాలకే వస్తాయని, కొత్తగా శ్రీశైలంకు వచ్చేదేముందని సీఎం మాట్లాడటం ఆయన అజ్ఞానానికి పరాకాష్ఠ అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "తుంగభద్ర అనే నది ఉందని మీకు తెలుసా? దాని ద్వారా ఏటా 450-600 టీఎంసీల నీరు శ్రీశైలంకు వస్తుందనే కనీస అవగాహన కూడా లేదా?" అని ప్రశ్నించారు. ఈ ఏడాది జూరాలపై ఆధారపడ్డ ప్రాజెక్టుల కింద 5.50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పంట విరామం ప్రకటించి, శ్రీశైలంపై ఆధారపడ్డ కల్వకుర్తికి 2.80 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

**పాలమూరు ప్రాజెక్టుకు ద్రోహం**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎన్జీటీలో కేసులు వేయించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం 90 టీఎంసీలకు డీపీఆర్ పంపి 7 అనుమతులు తెచ్చింది. మీరు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల ఒక నెలలో ఒక్క అనుమతి తేలేకపోయారు. పైగా డీపీఆర్‌ను వెనక్కి వచ్చేలా చేశారు. ఇదేనా మీ సమర్థత?" అని నిలదీశారు.

## మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు

తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపం**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు.

**రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామా**

వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు.

"గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు.జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మళ్లీ అలాంటి పరిస్థితులు తెలంగాణలో కనిపిస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.

కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' (కేవైవీ) ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది.ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది.కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు.వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు ఎన్‌హెచ్ఏఐ చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని ఎన్‌హెచ్ఏఐ తెలిపింది.

## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

- మొదటి పేజి తరువాయి

ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.ఇటీవల కోటా-నాగ్దా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం.

ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

## నూతన సంవత్సరం వేళ గ్యాస్ సిలిండర్ షాక్.. రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

- మొదటి పేజి తరువాయి

గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు.తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

# కొత్త సంవత్సరం వేడుకల్లో మస్తు తిన్నరు..బిర్యానీయే కింగ్!




హైదరాబాద్ పెన్ పవర్:నూతన సంవత్సర ఉత్సవాల్లో మన బిర్యానీ కింగ్ గా నిలిచింది. నిన్న రాత్రి 7.30 గంటలు దాటకముందే దేశవ్యాప్తంగా 2,18,993 బిర్యానీ ఆర్డర్లు వచ్చాయి. 'ఇంకా రాత్రి కాకముందే ఇన్ని ఆర్డర్లా.. బిర్యానీనిజంగా కింగ్' అంటూ స్విగ్గీతన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. కేవలం బిర్యానీ మాత్రమే కాదు.. రాత్రి 9 గంటల సమయానికి 90,000 పైగా బర్గర్లు కూడా డెలివరీ అయ్యాయంటోంది స్విగ్గీ.ఈ ట్రెండ్స్ ఒక్కో సిటిలో ఒక్కోలా ఉన్నాయి.దేశమంతా బిర్యానీ కోసం ఎగబడుతుంటే..టెక్ సిటీ బెంగళూరులో మాత్రం సీన్ కొంచెం డిఫరెంట్గా ఉంది. అక్కడ సుమారు 2,000 మంది న్యూ ఇయర్ వేడుకల వేళ సలాడ్స్ ఆర్డర్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. మరికొందరుమాత్రం అసలైన 'కంఫర్ట్ ఫుడ్' కిచిడీని నమ్ము కున్నారు. సుమారు 9,000 మంది కిచిడీ ఆర్డర్ చేయగా.. 'వీళ్లంతా రాత్రి 10గంటలకే పడుకు నేలా ఉన్నారు' అని స్విగ్గీ సరదాగా వ్యాఖ్యానిం చింది. ఇక స్వీట్స్ విషయానికి వస్తే.. 8,000 మంది వేడివేడి 'గాజర్ కా హల్వా'తో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు.







న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించిన అసోసియేషన్ ఆఫీస్..



పత్రికా సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి.. జీడిమెట్ల సిఐ మల్లేష్..

# నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

- కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్టలో ఫుడ్ పాయిజన్గా అనుమానం..
- ఒకరి మృతి, 11 మందికి అస్వస్థత.. ఆసుపత్రిలో చికిత్స..
- వండిన ఆహారం, మద్యం సీజ్, ల్యాబ్కు పంపించిన పోలీసులు..



బాధితులు తిని వదిలేసిన ఆహార పదార్థాలు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 1:** నూతన సంవత్సరం 2026 వేడుకలు విషాదంగా మారాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న వ్యక్తులకు అకస్మాత్తుగా అస్వస్థతకు గురవడంతో ఒకరు మృతి చెందగా, మరో 11 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.భవానినగర్ అసోసియేషన్ కమిటీ హాలులో మంగళవారం రాత్రి 17 మంది సభ్యులు కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మద్యం సేవించడంతో పాటు, అక్కడే స్వయంగా తయారు చేసుకున్న చికెన్ బిర్యాని, ఫిష్ కర్రీ, రోటీ తదితర ఆహార పదార్థాలను తీసుకున్నారు. కొద్దిసేపటికే అందరూ వాంతులు, విరేచనాలు, తల తిరగడం వంటి లక్షణాలతో అస్వస్థతకు గురయ్యారు.. ఈ ఘటనలో పాండు అనే వ్యక్తి (53) పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న 9 మందిని చికిత్స నిమిత్తం నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా, మరో ఇద్దరు రామ్ దేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. సమాచారం అందుకున్న వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. వండిన ఆహార పదార్థాలు, మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ల్యాబ్కు పంపించారు.. ఈ ఘటనకు ఫుడ్ పాయిజన్ కారణమా..? లేక కల్తీ మద్యం వల్లేనా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.. విషయం తెలుసుకున్న బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న 9 మంది పరిస్థితి నిలకడగా ఉందని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగ హెచ్ఓడీ డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, బాధితులకు తక్షణ చికిత్స అందిస్తున్నామని, ఆహారం, మద్యం నమూనాల ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత అసలు కారణం స్పష్టమవుతుందని వెల్లడించారు.పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..
- భవానినగర్ అసోసియేషన్ కమిటీ హాలులో నూతన సంవత్సర వేడుకలు..
- వేడుకల్లో 17 మంది.. స్వయంగా వండుకున్న ఆహారంతో మద్యం సేవించి అస్వస్థత..
- చికెన్ బిర్యాని, ఫిష్ కర్రీ, రోటీ తిన్న కొద్ది సేపటికే అస్వస్థత ఒకరు మృతి..
- మృతుడు పాండు (53)గా గుర్తింపు.. 9 మందిని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రిలో..
- మరో ఇద్దరు కూకట్పల్లి రామ్దేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..
- ఈ ఘటనపై జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు..
- ఫుడ్ పాయిజన్ లేదా కల్తీ మద్యం కోణంలో పోలీసుల దర్యాప్తు..
- ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి..
- చికిత్స పొందుతున్న 9 మంది పరిస్థితి నిలకడగా ఉందని ఏసీపీ వెల్లడి..
- ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని పోలీసులు స్పష్టం..



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టు నాయకులు..

# జర్నలిస్టులను విభజించే.. జీవో 252ను సవరించాలి..

- అసెంబ్లీ వేదికగా చర్చించాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) డిమాండ్..
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు వినతి పత్రాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 1:**జర్నలిస్టులను విభజించి, అక్రిడేషన్ల విషయంలో కోతలు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.252 ను తక్షణమే సవరించాలని, ఈ అంశాన్ని తెలంగాణ శాసనసభ వేదికగా చర్చకు తీసుకురావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీజేఎఫ్ (హెచ్143) డిమాండ్ చేసింది.. ఈ మేరకు మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజేటీజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధులు గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానందను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జీవో నెం. 252 ద్వారా జర్నలిస్టుల మధ్య అనవసర విభేదాలు సృష్టించడమే కాకుండా, అక్రిడేషన్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.. ఇది స్వతంత్ర మీడియా మనుగడకు, జర్నలిస్టుల వృత్తి భద్రతకు తీవ్ర విఘాతం కలిగించే అంశమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను పునఃపరిశీలించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు కోరారు.. జీవో నెం. 252 వల్ల ఏర్పడే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తి చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరినట్లు ఓ ప్రకటనలో తెలిపారు..దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద, జర్నలిస్టుల సమస్యలను గౌరవంతో పరిగణలోకి తీసుకుంటామని, ఈ అంశాన్ని శాసనసభలో లేవనెత్తి చర్చించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు టీయూడబ్ల్యూజేటీజేఎఫ్ నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్, నమస్తే తెలంగాణ జిల్లా స్టాపర్ రామారావు, భరత్ కళ్యాణ్, రవికిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల బాబు, ఎర్రోళ్ల కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు..

# ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాలి



హైదరాబాద్ పెన్ పవర్:ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రపంచ స్థాయికి ఎదగాలన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. జనవరి 1 న సాయంత్రం హైదరాబాద్ నాంపల్లిలో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలకులు ఎగ్జిబిషన్ సొసైటీని ప్రోత్సహిస్తామని అనేక హామీలు ఇచ్చారు కానీ అమలు చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం సొసైటీ ప్రెసిడెంట్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సొసైటీని పెద్ద ఎత్తున విస్తరింపజేసి ఆదాయం సృష్టించుకుని, ఎగ్జిబిషన్ సొసైటీ ఆలోచనలను సఫలీకృతం చేయాలన్న పట్టుదలతో ఉన్నారని వివరించారు. నుమాయిష్ హైదరాబాద్ నగరానికే కాదు తెలంగాణ రాష్ట్రానికి ఒక పెద్ద ఉత్సవం అని అన్నారు. సమాజానికి మేలు చేయాలన్న ఆలోచనతో ఉస్మానియా పట్టభద్రులు పబ్లిక్ గార్డెన్స్ లో మొదట 1938లో ఎగ్జిబిషన్స్ సొసైటీని ప్రారంభించారని వివరించారు.

గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్ను అత్యంత సేఫ్ నగరంగా రూపొందించాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. కాలుష్యరహితంగా, 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా, పూర్తి శాంతి భద్రతలతో కూడిన నగరంగా హైదరాబాదును రూపొందించే ఆలోచనలో ప్రజా ప్రభుత్వం ఉందని తెలిపారు అందులో సొసైటీ సభ్యులు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. లండన్ లోని థేమ్స్ ఉన్నది అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందాయో అదేవిధంగా మూసి నదిలో మంచినీరు ప్రవహింపచేసి పునర్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని, మూసి పరిసర ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు.

వాతావరణ కాలుష్యం మూలంగా ఢిల్లీ నగరంలో వారం రోజులు ఉండే పరిస్థితి లేదు ఆ పరిస్థితి హైదరాబాద్ మహానగరంలో తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. రాక్స్, లేక్స్ , పార్కులతో కూడిన నగరం హైదరాబాద్ ఇవి భవిష్యత్తు తరాలకు భద్రంగా అందించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నగరంలోని డీజిల్ బస్సులను దశలవారీగా బయటకు పంపి బ్యాటరీ బస్సులను ప్రవేశపెడుతున్నామని, ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాదును మార్చుతామని ఇటీవల సీఎం ప్రకటించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. నగరం లోపల ఉన్న కాలుష్య కారకమైన ఇండస్ట్రియల్ పార్కులను అవుటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

# ఏటీసీ సెంటర్లలో.. ఏఐ, స్కిల్ డెవ్శ్రీలప్శ్రీమెంట్ కోర్సులు ప్రారంభించాలి



అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో (ATC) ఏఐ ఆధారిత కోర్సులు సహా కొత్త నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రారంభించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. యువత ఉపాధి అవకాశాలు పెంచేలా అన్ని కొత్త కోర్సులు.. ప్రస్తుతంతో పాటు భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సచివాలయంలో కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు , ఈఎస్ఐ శాఖల అధికారులతో సమావేశమై, వారి పనితీరు, సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా సమీక్షించిన మంత్రి, రాబోయే ఏడాదికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన వివేక్ వెంకటస్వామి, పరిశ్రమల ప్రమాదాలను నివారించేందుకు ఫ్యాక్టరీల శాఖ భద్రతా ప్రమాణాలు, సన్నద్ధతను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సిగాచీ ఘటన వంటి సంఘటనలను ప్రస్తావిస్తూ, కార్మికుల భద్రత, సంక్షేమంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టంచేశారు. అదేవిధంగా ఈఎస్ఐ శాఖ పనితీరును కూడా సమీక్షించిన మంత్రి, ఇన్స్యూర్డ్ పర్సన్స్ (ఖ్రాం) కు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఐపీల నుంచి ఫిర్యాదులు రావడం సహించబోమని, అవసరమైన చోట అదనపు డిస్పెన్సరీలు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సేవలను మెరుగుపరచాలని సూచించారు.నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ శాఖల అధికారులు సచివాలయంలోని మంత్రిని కలిశారు. మంత్రి శుభాకాంక్షలను స్వీకరిస్తూ, అధిక బాధ్యత, నిబద్ధత తో పనిచేయాలని అధికారులకు పిలుపునిచ్చారు.

# నాంపల్లి నుమాయిష్ ఎగ్జిబిషన్..46 రోజులు 1050 స్టాల్స్ ప్రదర్శన..ఐదేండ్లలోపు చిన్నారులకు ఫ్రీ





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 84వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ 'నుమాయిష్ ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జనవరి1 నుంచి ఫిబ్రవరి 15 వరకు 46 రోజులపాటు ఈ నుమాయిష్ ఎగ్జిబిషన్ జరగనుంది. దేశ నలుమూలల నుంచి రకరకాల సంప్రదాయాలకు చెందిన కళాకృతులు ఇక్కడ కొలువు దీరుతున్నాయి. ఈ సారి నుమాయిష్ ఎగ్జిబిషన్‌లో 1050 స్టాళ్లు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఉన్నచిన్న, మధ్య తరహా, మైక్రో ఇండస్ట్రీలకు సంబంధించిన ఉత్పత్తుల స్టాల్స్ ఇందులో ఏర్పాటు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్తకళలు, దుస్తులు, గృహోపకరణాలు, ఆభరణాలు, డ్రై ఫ్రూట్స్ వంటి వస్తువులు అందుబాటులో ఉంటాయి.నుమాయిష్ ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే వారి కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుంది. పారిశ్రామిక ప్రదర్శనగానే కాకుండా దేశం నలుమూలల నుంచి రకరకాల సంప్రదాయాలకు చెందిన కళాకృతుల స్టాల్స్ తో ఆయా రాష్ట్రాల సంస్కృతుల సమ్మేళన వేదికగా నిలుస్తుంది.ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 వరకు, వీకెండ్, హాలిడేస్‌లో రాత్రి 11 గంటల వరకు నుమాయిష్ తెరిచి ఉంటుంది. ఎంట్రీ ఫీజు రూ.50 కాగా, ఐదేండ్లలోపు చిన్నారులకు ఉచిత ప్రవేశం కల్పిస్తోంది ప్రభుత్వం. నుమాయిష్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయంతో ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 19 విద్యా సంస్థలను నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయనున్నారు. నుమాయిష్ ప్రాంగణంలో మొత్తం 120 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి. అగ్ని ప్రమాదాల నివారణకు లక్షా 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు భారీ సంపులు, 82 హైడ్రాంట్లు ఏర్పాటు చేశారు. . రెండు ఫైరింజిన్లు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉన్నాయి.

# రూ..2.5 కోట్ల ప్యాకేజితో చరిత్ర సృష్టించిన ఐఐటీ హైదరాబాద్ విద్యార్థి

- ఐఐటీ హైదరాబాద్ విద్యార్థికి రూ. 2.5 కోట్ల రికార్డు ప్యాకేజీ
- సంస్థ చరిత్రలోనే ఇది అత్యధిక వార్షిక వేతనం
- ఇంటర్న్‌షిప్‌ను ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్‌గా అందుకున్న ఎడ్వర్డ్ వర్గీస్
- ఈ ఏడాది సంస్థ సగటు ప్యాకేజీ 75 శాతం వృద్ధితో రూ. 36.2 లక్షలకు చేరిక
- మొదటి దశలో 62 శాతం యూజీ విద్యార్థులకు ఉద్యోగాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ- హైదరాబాద్) విద్యార్థి భారీ ప్యాకేజీతో సంచలనం సృష్టించాడు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎడ్వర్డ్ నాథన్ వర్గీస్‌కు నెదర్లాండ్స్‌కు చెందిన గ్లోబల్ ట్రేడింగ్ సంస్థ ఆప్టివర్ ఏకంగా రూ. 2.5 కోట్ల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసింది. 2008లో ఐఐటీ హైదరాబాద్ ఏర్పాటైన నాటి నుంచి ఇదే అత్యధిక ప్యాకేజీ కావడం విశేషం.ఈ ఆఫర్ రెండు నెలల సమ్మర్ ఇంటర్న్‌షిప్ ద్వారా ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్ (పీపీఓ)గా వచ్చింది. ఈ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన ఇద్దరిలో వర్గీస్ ఒక్కరే పీపీఓ అందుకోవడం గమనార్హం. 21 ఏళ్ల వర్గీస్ జులై నుంచి ఆప్టివర్ నెదర్లాండ్స్ కార్యాలయంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పూర్తిస్థాయిలో విధుల్లో చేరనున్నాడు. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన వర్గీస్, తన తల్లిదండ్రులిద్దరూ ఇంజినీర్లేనని తెలిపారు.
ఈ విజయంపై వర్గీస్ మాట్లాడుతూ, "ఇదే నా మొదటి, ఏకైక ఇంటర్వ్యూ. పీపీఓ వస్తుందని నా మెంటార్ చెప్పినప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. ఫస్ట్ ఇయర్ నుంచి కాంపిటేటివ్ ప్రోగ్రామింగ్‌లో దేశంలోని టాప్ 100లో ఉండటం ఇంటర్వ్యూలో నెగ్గడానికి బాగా ఉపయోగపడింది. ఐఐటీ ట్యాగ్ కూడా కలిసొచ్చింది" అని వివరించారు.ఈ ప్లేస్‌మెంట్ సీజన్‌లో మరో కంప్యూటర్ సైన్స్ విద్యార్థి రూ. 1.1 కోట్ల ప్యాకేజీని అందుకోవడం విశేషం. ఈ ఏడాది సంస్థ సగటు ప్యాకేజీ గత ఏడాదితో పోలిస్తే 75 శాతం పెరిగి రూ. 20.8 లక్షల నుంచి రూ. 36.2 లక్షలకు చేరింది. డిసెంబరులో ముగిసిన మొదటి దశ ప్లేస్‌మెంట్లలో 487 మంది యూజీ విద్యార్థులకు గాను 62 శాతం మంది ఉద్యోగాలు పొందారు.అధిక ప్యాకేజీల కంటే, ప్లేస్‌మెంట్ల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులందరికీ మంచి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని కెరీర్ సర్వీసెస్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జి మయూర్ వైద్య తెలిపారు. టెక్ ఉద్యోగాలతో పాటు కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా మంచి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించామని ఆయన చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న ఫేజ్-2 ప్లేస్‌మెంట్లలో మరిన్ని దేశీయ కంపెనీలు పాల్గొంటాయని ఐఐటీహెచ్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# హైదరాబాద్‌లో ప్రశాంతంగా 2026 వేడుకలు.. ఒక్క ప్రమాదం కూడా లేకుండా!





**హైదరాబాద్ పెన్ పవర్:**భాగ్యనగరం 2026 నూతన సంవత్సరానికి ప్రశాంతంగా, సురక్షితంగా స్వాగతం పలికింది. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలో ఎలాంటి పెద్ద ప్రమాదాలు గానీ, డ్రంకెన్ డ్రైవ్ ఘటనలు గానీ నమోదు కాకపోవడం విశేషం. పోలీసుల పటిష్ఠమైన చర్యలు, ప్రజల్లో పెరిగిన అవగాహన, వారి సహకారంతోనే ఇది సాధ్యమైందని నగర అధికారులు ప్రకటించారు.నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు డిసెంబర్ 24, 2025 నుంచే ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా న్యూ ఇయర్ ఈవ్ రోజున నగరం మొత్తంలో 100కు పైగా ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అవలంబించారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు చేపట్టారు. సైబరాబాద్ వంటి ప్రాంతాల్లో రద్దీని తగ్గించి, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత షటిల్ సర్వీసులను కూడా నడిపారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని పబ్‌లు, హోటళ్లు, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు.ఈ ఏర్పాట్లు అద్భుతమైన ఫలితాలనిచ్చాయని జనవరి 1న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. "పోలీసుల కఠిన నిఘా, సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజల మద్దతు వల్లే ఒక్క దుర్ఘటన కూడా జరగలేదు," అని ఆయన అన్నారు. ఇది అందరి సహకారం వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సజ్జనార్ ప్రజలకు సందేశమిస్తూ, "ఇది యాదృచ్ఛికంగా జరగలేదు. అవగాహన పనిచేసింది, బాధ్యత గెలిచింది, మీ సహకారం తేడాను చూపింది. హైదరాబాద్ నే దిఖాయాసెలబ్రేషన్ హో సక్తా, బినా రిస్క్ కే. హమేషా యాద్ రఖోనషా ఔర్ స్టీరింగ్ ఏక్ సాత్ నై," అని స్థానిక యాసలో వ్యాఖ్యానించారు.డిసెంబర్ నెలలో నిర్వహించిన డ్రైవ్‌లలో హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో 800కు పైగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు కావడం కూడా ప్రజల్లో భయాన్ని కలిగించిందని, ఈ ముందస్తు చర్యలే నివారణగా పనిచేశాయని అధికారులు భావిస్తున్నారు. ఈ విజయం భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు ఒక నమూనాగా నిలుస్తుందని, హైదరాబాద్‌ను సురక్షిత నగరంగా మార్చే లక్ష్యానికి ఇది మరింత బలాన్నిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్ లో జనవరి 3న ఈ ఏరియాల్లో మంచినీళ్లు బంద్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని పలుచోట్ల మంచినీటి సరఫరాకి అంతరాయం కల్గనుంది. జనవరి 3 ఉదయం 10 గంటల నుంచి జనవరి 4 తెల్లవారుజామున 4 గంటల వరకు మొత్తం 18 గంటల పాటు తాగునీళ్ల సరఫరా నిలిచిపోనుందని జలమండలి ప్రకటించింది. సింగూరు ప్రాజెక్ట్ ఫేజ్3 మెయిన్ పైప్ లైన్ కి భారీ లీకేజీలు ఏర్పడినందున 1600 ఎంఎం డయా పైప్ లైన్ కి అత్యవసర మరమ్మత్తులు చేపడుతున్నారు. పెద్దపూర్‌సింగపూర్ మధ్య పనులు చేపట్టన్నారు అధికారులు. ఈ క్రమంలో జనవరి 3న ఉదయం 10 గంటల నుంచి మాదాపూర్, కొండాపూర్, బాలానగర్, మూసాపేట, కేపిహెచ్‌బీ, ఫతేనగర్, మియాపూర్, హాఫీజ్ పేట్, ప్రగతినగర్, బీహెచ్‌ఈఎల్, చందానగర్, హెచ్ సీయూ ప్రాంతాలకు 18 గంటల పాటు నీటి సరఫరా నిలిచిపోనుంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని వినియోగదారులకు జలమండలి విజ్ఞప్తి చేసింది.

# బంగ్లాదేశ్ లో మరో హిందువుపై దాడి.. పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ లో మరోసారి హిందువులపై దాడి కలకలం రేపుతోంది.. ఓ హిందూ వ్యక్తిపై అల్లరిమూకలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. బజారుకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ దాడి జరిగింది. తీవ్రంగా కొట్టి ఒంటిపై పెట్రో ల్ పోసి నిప్పంటించారు దుండగులు.
తీవ్రంగా గాయపడిన బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానిక మీడియా ప్రకారం..52 ఏళ్ల ఖోకోన్ దాస్ అనే వ్యక్తిపై అల్లరిమూకలు దాడి చేసి తీవ్రంగా కొట్టారు. అనంతరం అతనిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ దాడితో స్థానిక హక్కుల సంఘాలఆగ్రహం వ్యక్తం చేశాయి. గడిచిన 15 రోజుల్లో ఇది నాలుగో దాడి. అంతకుముందు డిసెంబర్ 18న దీపూచంద్రదాస్ కొట్టి చంపాయి అల్లరిమూకలు.. అనంతరం నడిరోడ్డుపై చెట్టుకు వేలాడదీసి నిప్పంటించాయి. డిసెంబర్ 24న కలిమోహర్ ప్రాంతంలో 29 ఏళ్ల అమృతమండల్ అనే వ్యక్తిని అల్లరిమూకలు కొట్టి చంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. మైమెన్‌సింగ్‌లోని భలుకాలోని ఒక వస్త్ర కర్మాగారంలో జరిగిన మరో సంఘటనలో, ఒక హిందూ యువకుడిని అతని సహోద్యోగి తుపాకీతో కాల్చి చంపారు. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా భారత్ లో అనేక నగరాల్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాత్మక దాడులను రాజకీయ పార్టీలు, నేతలు తీవ్రంగా ఖండించారు. దాడులపై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.

బంగ్లాదేశ్ లో అశాంతి..

డిసెంబర్ 18న విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ బిన్ హాది మృతి తర్వాత బంగ్లాదేశ్ లో హింసాత్మక నిరసనలు చోటు చేసుకున్నాయి. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టాక .. భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. హాదీ హత్యతో భారత్, బంగ్లదేశ్ లో మధ్య మరింత ఉద్రిక్తతకు దారితీసింది. హాదీ మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని భారత్ పిలుపునిచ్చింది. ఆ దేశంలో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# అపార్టుమెంట్‌లో అగ్ని ప్రమాదం... జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి

- జనగామ జిల్లా జిల్వూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన హృతిక్ రెడ్డి మృతి
- అగ్నిప్రమాదం జరగడంతో భవనంపై నుంచి దూకిన విద్యార్థి
- తలకు తీవ్ర గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



హైదరాబాద్ పెన్ పవర్:జర్మనీలో ఒక తెలుగు విద్యార్థి తాను నివసిస్తున్న భవనం పైనుండి కిందకు దూకి మరణించాడు. మృతుడు తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, చిల్పూర్ మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్ రెడ్డి. ఉన్నత చదువుల కోసం అతను జర్మనీ వెళ్ళాడు. అతను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది.ఆ సమయంలో మంటల నుండి తప్పించుకునే ప్రయత్నంలో హృతిక్ రెడ్డి భవనం పైనుండి దూకాడు. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం.. బిర్యానీ తిని ఒకరి మృతి

- జగద్గిరిగుట్టలో న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం
- పార్టీలో బిర్యానీ తిని ఒకరి మృతి.. 15 మందికి అస్వస్థత
- అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. పబ్బులు, క్లబ్బులు, రిసార్టులతో పాటు ఇళ్లలోనూ జనం న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకున్నారు. అయితే, ఈ సంబరాల వేళ హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో చోటుచేసుకున్న ఓ ఘటన విషాదాన్ని నింపింది. నిన్న రాత్రి స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఒకరు మృతి చెందగా, మరో 15 మంది ఆసుపత్రి పాలయ్యారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో ఈ ఘటన జరిగింది. న్యూ ఇయర్ సందర్భంగా సుమారు 17 మంది ఒకచోట చేరి మద్యం సేవించారు. అనంతరం అందరూ కలిసి బిర్యానీ తిన్నారు. అయితే, భోజనం చేసిన కొద్దిసేపటికే వారంతా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో పాండు (53) అనే వ్యక్తి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మిగిలిన 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# 'నూతన సంవత్సర వేడుకలంటే సంబరాలే కాదు': పావలా శ్యామలను పరామర్శించిన సజ్జనార్

- కొత్త సంవత్సరం మొదటి రోజున వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సజ్జనార్
- కార్ఖానలోని ఆర్కే ఫౌండేషన్‌కు వెళ్లి హైదరాబాద్ సీపీ
- వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలని ఆకాంక్షించిన సజ్జనార్



**హైదరాబాద్ పెన్ పవర్:**నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఒక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడున్న 48 మంది వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను కూడా ఆయన పరామర్శించారు. కొత్త సంవత్సరం సందర్భంగా తాను కార్ఖానలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించినట్లు 'ఎక్స్' వేదికగా సజ్జనార్ తెలిపారు. "నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు. ఆత్మీయతను పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది" అని ఆయన పేర్కొన్నారు. అక్కడే అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించినట్లు తెలిపారు. పావలా శ్యామల కష్టకాలంలో స్పందించి ఆమెను హెల్త్ కేర్ సెంటర్‌లో చేర్పించారంటూ తిరుమలగిరి ఏసీపీ రమేశ్‌ను అభినందించారు. ఆర్కే ఫౌండేషన్ గురించి మాట్లాడుతూ, డాక్టర్ రామకృష్ణ 18 ఏళ్లుగా వేలాదిమందికి ఉచిత వైద్యం, ఆశ్రయం కల్పిస్తున్నారని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చివరగా ఆయన ఓ విజ్ఞప్తి చేశారు. "వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందం, మోక్షం వెతుక్కుందాం" అని పేర్కొన్నారు.

# యాదగిరి గుట్ట ఆలయ ఈవో రాజీనామా..అసలు కారణం ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ ఈవో వెంకట్ రావు రాజీనామా చేశారు. వెంకట్ రావు రాజీనామాను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాను వ్యక్తిగత కారణాలు,ఆరోగ్య సమస్యల కారణంతోనే రాజీనామా చేసినట్టు తెలిపారు వెంకట్ రావు . దేవాదాయ శాఖ కమిషనర్ గా ఆలయ ఈవోగా అప్పట్లో ఉన్న వెంకట్రావు .. రిటైర్మెంట్ తర్వాత యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవోగా పని చేశారు. వెంకట్ రావును రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 31,2025న యాదగిర గుట్ట ఆలయ ఈవోగా నియమించింది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో భాగంగా మూడోరోజైన గురువారం ఉదయం రామావతారం, సాయంత్రం వేంకటేశ్వరస్వామి అలంకార సేవలు చేపట్టారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా వచ్చారు. రద్దీకి అనుగుణంగా నిరంతరాయంగా స్వామివారి దర్శనం చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. ఇక భక్తులు ఎంతమంది వచ్చినా సరిపడేలా.. ఎక్కువ సంఖ్యలో లడ్డూలు, పులిహోర ప్రసాదాన్ని స్పెషల్ గా తయారు చేసి సిద్ధంగా ఉంచారు.

# గవర్నర్ కు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ ఇయర్ సందర్భంగా పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# కొత్త సంవత్సరం తొలి రోజే కేటీఆర్ గోబెల్స్ ప్రచారం: ఎంపీ చామల



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలుపెట్టారని, హరీష్ రావు, కేటీఆర్ లు కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలనపైన విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మీ బావ హరీష్ రావు కృష్ణా.. గోదావరి నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తుంటే, కేటీఆర్ రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు భూ స్థాపితం చేశారు..లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుంది..రైతులకు యూరియా కోసం ధర్నాలు చేశాం..నడ్డాతో మాట్లాడి యూరియా తెప్పించామని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. 2024-2025 సంవత్సరానికి వానాకాలం పంటకు 9.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తెప్పించామని, యాసంగికి 10.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకువచ్చామన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ స్థాయిలో ఎప్పుడూ యూరియా తేలేదని, 2025-2026 వానాకాలం పంటకు 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చినట్లుగా కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ఫెయిల్ కాలేదని, కేటీఆర్ తప్పుడు సమాచారంతో, తప్పుడు మాటలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టవద్దని ఆయన హితవు పలికారు.

# మోడీ దూర దృష్టితో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి : బీజేపీ చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని మోడీ 2025 సంవత్సరంలో దృఢమైన, దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో, వారి అడుగుజాడల్లో నడుస్తూ 2026లో భారతదేశాన్ని "వికసిత్ భారత్"గా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం భారతదేశ, తెలంగాణ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్ ప్రస్తుతం 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. త్వరలోనే ప్రపంచంలో మూడో స్థానానికి చేరుకునే దిశగా దేశం వేగంగా ముందుకెళ్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన సంవత్సరంలో మనందరం "నేషన్ ఫస్ట్" అనే భావనతో దేశానికి మన జీవితాన్ని అంకితం చేస్తూ, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి చూపిన మార్గంలో నడుచుకుంటూ, మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యం సాధన దిశగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

# సమ్మె ఉన్నప్పటికీ.. కొత్త సంవత్సరంలో.. జొమాటో, బ్లింకిట్ రికార్డు బ్రేక్ డెలివరీలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ పక్క గిగ్ వర్కర్ యూనియన్ల సమ్మె.. మరో పక్క న్యూఇయర్ వేడుకలు.. డెలివరీలు ఎలా చేయాలి..ఎంత నష్టం వస్తుందో..ఈయేడాది వ్యాపారం దెబ్బతిన్నట్టేనా..డెలివరీలు భారీగా పడిపోతాయా.. ఇది నిన్నటి వరకు జొమాటో, బ్లింకిట్ యాజమాన్యం తర్జనభర్జన..కానీ ఇవాళ కళ్లుచెదిరిపోయే డెలివరీల నమోదు చూసి ఫుల్ ఖుషీ.. ఇదే విషయాన్ని స్వయంగా జొమాటో ఎటర్నల్ సీఈవో ప్రకటించాడు. జనవరి 1న ఎటర్నల్ సహ వ్యవస్థాపకుడు , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపిందర్ గోయల్ మాట్లాడుతూ..ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో ,క్విక్ కామర్స్ ఆర్మ్ బ్లింకిట్ కు చెందిన కొత్త సంవత్సరం డెలివరీలను ప్రకటించారు. ఈ రోజు రికార్డు స్థాయిలో డెలివరీలు సాధించాం.. డెలివరీ కార్మికుల సమ్మె ఉన్నప్పటికీ తమ బిజినెస్ పై ఎలాంటి ప్రభావితం చూపలేదని చెప్పారు.సోషల్ మీడియా ప్లాట్ ఫాం శలో జొమాటో, బ్లింకిట్ డెలివరీల వివరాలను షేర్ చేశాడు దీపిందర్ గోయల్. డిసెంబర్ 31న రెండు ప్లాట్ ఫాంలలో 75లక్షలు డెలివరీలు జరిగాయని రాశారు.దీనికోసం 4.5 లక్షల మంది వర్కర్లు పనిచేశారని తెలిపారు. ఇది ఆల్ టైమ్ రికార్డు అని.. ఎక్కువ ప్రోత్సాహకాలు లేకుండానే న్యూఇయర్ లో ఈ రికార్డు సాధించామని అన్నారు. గత కొద్ది రోజులుగా జొమాటో, బ్లింకిట్ గిగ్ వర్కర్లు సమ్మె ఉన్నారు.. అయినా కొత్త సంవత్సరం వ్యాపారం పై ఎలాంటి ప్రభావం చూపలేదని అన్నారు. ఆన్ గ్రౌండ్ టీంతో సమన్వయంతో ఇది సాధించామన్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ , ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ నేతృత్వంలో డిసెంబర్ 25 , డిసెంబర్ 31 తేదీలలో గిగ్ ,ప్లాట్‌ఫామ్ డెలివరీ కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.డిసెంబర్ 25 న తక్కువ మంది వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు.

ఇది డిసెంబర్ 31న భారీ సంఖ్యలో వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. డిసెంబర్ 25 నిరసనలో 40వేలమంది, డిసెంబర్ 31న దేశ వ్యాప్తంగా 1.70లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని గిగ్ వర్కర్స్ యూనియన్లు చెబుతున్నాయి. దీంతో అనేక నగరాల్లో జొమాటో, బ్లింకట్ డెలివరీల్లో జాప్యం జరిగిందని అంటున్నారు.

# న్యూ ఇయర్ షాక్ : ధరల మంట మొదలైంది.. కిలో టమాటా 70, ములక్కాయలు 400 రూపాయలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నో ఆశలు, ఆశయాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాం.. 2025 సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలికి 2026 కు గ్రాండ్ వెల్కమ్ చెప్పాం.. దేశవ్యాప్తంగా ఘనంగా న్యూఇయర్ వేడుకలను జరుపుకున్నారు ప్రజలు. కొత్త ఏడాది వేడుకల్లో ఎంజాయ్ చేశారు. ఇదంతా బాగానే ఉంది గానీ సంబరాల్లో ఉన్న సామాన్యులకు కొత్త సంవత్సరం మొదట్లోనే కష్టకాలంగా మొదలైంది.. నిత్యాసవరాల ధరల పెరుగుదల వారికి షాకిచ్చింది. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో కూరగాయలు, పండ్లు, మాసం, చికెన్, కోడిగుడ్లధరలు సాధారణ ధరలకంటే రెట్టింపు అయ్యాయి. పండుగల సీజన్ తో సామాన్యులపై అదనపు ఒత్తిడిని పెంచుతోంది. కూరగాయలు, పండ్లు ,ప్రోటీన్ అవసరాల కోసం బడ్జెట్‌ను రూపొందించడం గతంలో కంటే మరింత సవాలుగా మారింది.

ప్రస్తుత ప్రతికూల వాతావరణం కూరగాయల తోటలకు ప్రతికూలంగా మారింది. ఈసారి చలి విపరీతంగా పెరగడంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ కు సరిపడా లేక రాష్ట్రంలో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. సాధారణంగా కూరగాయలు అధికంగా పండే ఈ సీజన్ లో రూ.50 నుంచి రూ.60కు కిలో దొరికేవి. దిగుబడి తగ్గిపోవడంతో ప్రస్తుతం మార్కెట్లో ఏ కూరగాయలైనా కిలో రూ.80 పైబడి సెంచరీ ధర పలుకుతున్నాయి. ఆకు కూరలకు కూడా రూ.60 నుంచి రూ.80 వెచ్చించాల్సి రావడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.సాధారణంగా ఈ సీజన్లో అన్ని కూరల్లో వాడే టమాట కిలో రూ.20 నుంచి రూ.30 మించేది కాదు. బీర, బెండ, కాకర, చిక్కుడు కూరగాయలు అన్నీ ఇప్పుడు రూ.80 నుండి రూ.100కు పైగా అమ్మతున్నారు. ఒక్కో సోరకాయ ధర రూ.40, పచ్చిమిర్చి రూ.100 కు కిలో అమ్ముతున్నారు. ఇక బెంగళూరులో నూతన సంవత్సరం, రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యావసర కూరగాయలు, పండ్లు, గుడ్లు, మాంసం ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని మార్కెట్లలో టమోటాలు, ఉల్లిపాయల ధరలు రెట్టింపు అయ్యాయి. క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయల ధరలు బాగా పెరిగాయి. పండుగ డిమాండ్ పెరగడంతో మాంసం, గుడ్లు ధరలు కూడా బాగా పెరిగాయి.

చలి, వేడిగాలులు, సరఫరా తక్కువగా ఉండటం వల్ల టమోటాలు, ఉల్లిపాయలు, క్యాబేజీ, కాలీఫ్లవర్ ధరలు భారీగా పెరిగాయి. స్థానిక మార్కెట్లలో టమోటా ధరలు కిలోకు రూ.72కి పెరిగాయి.ఉల్లిపాయలు ఇప్పుడు కిలోకు రూ.42కి అమ్ముడవుతున్నాయి. మునగకాయలు కిలోకు రూ.400 ధర చెల్లించాల్సి వస్తోంది. కాకరకాయ, క్యారెట్లు, ముల్లంగి, బీన్స్ వంటి ఇతర కూరగాయలు ధరలు కూడా బాగా పెరిగాయి.క్యారెట్ ధర ఇప్పుడు కిలోకు రూ.64 ఉండగా.. ఫ్రెంచ్ బీన్స్ ధర కిలోకు రూ.135 పలుకుతోంది. పండుగ రద్దీ కారణంగా గుడ్లు ,చికెన్ కూడా మరింత ఖరీదయ్యాయి. గుడ్ల రిటైల్ ధరలు ఒక్కొక్కటి రూ.8 ఉండగా, చికెన్ ఇప్పుడు కిలోకు రూ.280నుంచి -300కి అమ్ముడవుతోంది.

శీతాకాలం పండ్ల సరఫరా మరింత తగ్గింది. యాలకుల అరటిపండ్ల ధర ఇప్పుడు కిలోకు

రూ.90నుంచి -100 పలుకుతోంది. సంక్రాంతి సమీపిస్తున్న కొద్దీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. దిగుబడి తగ్గడం, తమిళనాడు ,ఆంధ్రప్రదేశ్ నుంచి సరఫరాలపై ఆధారపడటంతో ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు.

పండుగల సీజన్ తో సామాన్యులపై అదనపు ఒత్తిడిని పెంచుతోంది. కూరగాయలు, పండ్లు ,ప్రోటీన్ అవసరాల కోసం బడ్జెట్‌ను రూపొందించడం గతంలో కంటే మరింత సవాలుగా మారింది.

# 3న ఆకాశంలో చందమామ అద్భుతం.. రోజూ కంటే 30 శాతం పెద్దగా.. మరింత చల్లగా..



**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త ఏడాదిలో చందమామ అద్భుతం రాబోతున్నది. ఎప్పుడో కాదు.. జనవరి 3వ తేదీ.. శనివారం రాత్రి. ఆ రోజు పౌర్ణమి కూడా.. 2026లో వస్తున్న ఫస్ట్ పౌర్ణమి.. ఆ రోజునే సూపర్ మూన్ ఏర్పడుతుంది. జనవరి 3వ తేదీ సూర్యాస్తమయం సమయం సాయంత్రం 5 గంటల 33 నిమిషాలు. సూర్యాస్తమయం అయిన 20 నిమిషాల తర్వాత.. అంటే 6 గంటల సమయానికే చంద్రుడు స్పష్టంగా కనిపించనున్నట్లు చెబుతున్నారు ఖగోళ శాస్త్రవేత్తలు. జనవరి 3వ తేదీ శనివారం ఏర్పడనున్న సూపర్ మూన్.. అద్భుతంగా అంటున్నారు శాస్త్రవేత్తలు. రోజు కనిపించే చంద్రుడు కంటే.. ఆ రోజు 15 శాతం పెద్దగా.. 30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించబోతున్నాడు. అంతే కాదు మరింత చల్లగా.. భూమికి 3 లక్షల 56 వేల 500 కిలోమీటర్ల దూరంలోనే ఉంటాడని చెబుతున్నారు.

ఆకాశంలో చంద్రుడి అద్భుతాన్ని చూడటానికి ఎలాంటి టెలిస్కోపులు, ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. జస్ట్ ఇళ్ల నుంచి బయటకు వచ్చి.. తల పైకి ఎత్తి.. ఆకాశంలో చూస్తే చాలు.. చందమామ పెద్దగా.. ప్రకాశవంతంగా కనిపిస్తాడు.

చలికాలంలో వచ్చే సూపర్ మూన్ ను తోడేళ్ల చంద్రుడు అని కూడా అంటారు. భూమికి చంద్రుడు దగ్గరకు వచ్చినప్పుడు సముద్రంలో అలల ఆటుపోట్లు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో అడవిలో జంతువులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని.. తోడేళ్లు వింతగా ప్రవర్తిస్తాయని.. వాటి అరుపులు, పరుగులు ఎక్కువగా ఉంటాయని.. అందకే పూర్వకాలంలో దీన్ని తోడేళ్ల చంద్రుడు అని పిలిచేవాళ్లు. ఇప్పుడు సైన్స్ పెరిగింది.. జ్ఞానం, విజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత.. సూపర్ మూన్ అంటున్నాం. ఎవరు ఎన్ని అనుకున్నా.. ఈ వీకెండ్ వచ్చే ఈ సూపర్ మూన్ ను చూసి ఎంజాయ్ చేద్దాం.. ఆస్వాదిద్దాం..

# రాష్ట్ర ఎన్నికల సంఘం దూకుడు.. మున్సిపాలిటీల ముసాయిదా ఓటరు జాబితా వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:** మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం దూకుడు పెంచింది. రాష్ట్రంలోని ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు, 117 మున్సిపాలిటీల్లో ముసాయిదా ఓటరు జాబితాను వెల్లడించింది. ఈ ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ ఆఫీసులోనూ నోటీసు బోర్డులో ప్రచురించారు. దీంతో పాటు మున్సిపల్ వార్డుతోపాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ జాబితాను ప్రచురించారు. ఈ ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించడంతోపాటు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎన్నికల సంఘం సూచించింది. అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన తర్వాత ఈనెల 10వ తేదిన తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు.

# తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌ను అభినందించిన సీఎం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉన్నత విద్యలో చేపడుతున్న సంస్కరణలపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉన్నత మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యలో సంస్కరణల ఒరవడి ఇదే స్థాయిలో కొనసాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచలనకు ఉన్నత విద్యా మండలి కేంద్ర బింధువుగా నిలుస్తోందని మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలకిష్టారెడ్డి గురువారం కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఆయన సేవలను ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి దిశగా అన్ని స్థాయిల సమన్వయంతో ఛైర్మన్ చేస్తున్న కృషిని సీఎం ప్రశంసించారు.తెలంగాణ ఉన్నత విద్య జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి వివిధ సందర్భాల్లో ఆకాంక్షించారు. సీఎం మనోభావాలకు అనుగుణంగా బాలకిష్టారెడ్డి గత ఏడాదిగా అనేక అంశాలపై కసరత్తు చేశారు. సిలబస్ మార్పు, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లపై విస్తృత చర్చలు జరిపారు. ఈ దిశగా సాగుతున్న పురోగతిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కృషి ఇలాగే కొనసాగాలని, ఇతర దేశాల్లో వస్తున్న విద్యా పరమైన మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్ళాలని సీఎం దిశానిర్ధేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలను శక్తివంచన లేకుండా నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి బాలకిష్టారెడ్డి భరోసా కల్పించారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారటగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండేళ్ల సమయం పూర్తి కావడంతో ఇక శాసనసభలోనూ, బయటా ప్రభుత్వం తీరును ఎండగట్టడమే లక్ష్యంగా కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారని సమాచారం. తనకు మాట్లాడేందుకు సరైన సమయం ఇవ్వకపోయినా అది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుంది. అలాగే ఎక్కువ సమయం ఇస్తే తాను అన్నివిషయాలను సభాముఖంగా ప్రజలకు అసలు విషయాలను తెలియచేసే వీలుంటుందన్నది కేసీఆర్ ప్లాన్ గా ఉంది. అందుకే ఆయన ఎర్రవెల్లి ఫాం హౌస్ కు వెళ్లకుండా నందినగర్ లోని తన నివాసంలోనే ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రేపు సభకు వస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

**అసెంబ్లీ సమావేశాలకు...**

అసెంబ్లీకి రానున్న కేసీఆర్ జనవరి 2 నుంచి జరిగే సమావేశాలకు హాజరవుతానని ముఖ్య నేతలతో చెప్పారని తెలిసింది. సభలో జరిగే కృష్ణా, గోదావరి జలాలపై చర్చలో పాల్గొననున్నారని సమాచారం. నాడు ఉద్యమ నాయకుడిగా అయినా..తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా తాను ప్రజా పక్షాన నిలుచున్నానని చెప్పడమేఆయన రాకకు ముఖ్య ఉద్దేశ్యమని కేసీఆర్ భావిస్తున్నారు. అయితే తొలి రోజు కేవలం రెండు నిమిషాలు మాత్రమే సభలో ఉండి వెళ్లిపోయిన కేసీఆర్ ఆయన వచ్చే అవకాశాలు లేవని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. కేసీఆర్ సభకు వస్తే సరైన సమయం ఆయన మాట్లాడేందుకు ఇవ్వడమే కాకుండా ఆయన చేసే విమర్శలకు తాము ధీటుగా సమాధానమిస్తామని చెబుతున్నారు.

**నీటి పారుదల అంశంపై...**

కృష్ణా జలాలు, పాలమూరు ఎత్తిపోతలపై కాంగ్రెస్ సర్కార్ తీరును కేసీఆర్ మీడియా సమావేశంలో తప్పు పట్టారు. ఇక పోరు బాటే అంటూ హెచ్చరించారు. ఆ తర్వాత వారం రోజుల్లోనే అసెంబ్లీ మొదలయింది. మొదటి రోజు సమావేశాలకు వచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ దగ్గరికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పలకరించారు. కానీ తాను పాలమూరు - ఎత్తిపోతల పథకంపై పూర్తి స్థాయిలో మరోసారి విమర్శలు చేసేందుకు శాసనసభ తనకు ధీటైన ప్రదేశమనికేసీఆర్ననమ్ముతున్నారు. మరి కేసీఆర్ రేపటి సభకు హాజరవుతారా?లేదా? అన్నది ఆసక్తిగా మారింది. కేసీఆర్ సభకు రావడమే తాము కోరుకుంటున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి కేసీఆర్ సభకు రావడంపై ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం మాత్రం అందలేదు.

# న్యూ ఇయర్ వేడుకలు సక్సెస్.. ఒక్క ప్రమాదం కూడా జరగకుండా?




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో నూతన సంవత్సరం వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగాయి. మద్యం మత్తులో వాహనాలు నడిపి జరిగే ప్రమాదాల వల్ల ఒక్క పెద్ద ప్రమాదం కూడా నమోదు కాలేదని పోలీసులు వెల్లడించారు. కఠిన అమలు చర్యలు, నగరవ్యాప్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రతి ఏటా మద్యం తాగి రోడ్లమీదకు వచ్చి అనేక ప్రమాదాలు జరిగాయి. కానీ ఈ ఏడాది మాత్రం ప్రమాద రహితంగా పోలీసులు వేడుకలు నిర్వహించడానికి ముందస్తు చర్యలు సత్ఫలితమిచ్చాయి.

**పోలీసుల హెచ్చరికలతో...**

మద్యం తాగితే తీవ్ర పరిణామాలుంటాయని పోలీసులు హెచ్చరించారు. మద్యం తాగి పట్టుబడితే భారీగా జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పతీవ్ర స్థాయిలో చేసిన హెచ్చరికలు మందుబాబులపై పనిచేశాయి. కొందరు ఇళ్లకే పరిమితమయ్యారు. ఇళ్లలోనే మద్యాన్ని తాగి న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. చాలా మంది స్థాయికి మించి మద్యాన్ని సేవించకుండా రోడ్డుపైకి వచ్చారు. అతిగా మద్యం సేవించిన వారు కూడా డ్రైవ్ చేయకుండా ప్రత్యేక వాహనాలలో ఇంటికి వెళ్లారు. దీంతో ప్రమాదాల సంఖ్య జీరోకు పడిపోయింది.

**అవగాహన పెంచడంతో...**

ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడారు. రోడ్డు భద్రత సాధనలో పోలీసు సిబ్బంది, వివిధ విభాగాలు, పౌరులు సమష్టిగా పనిచేశారని ప్రశంసించారు. మద్యం డ్రైవింగ్‌పై కఠిన తనిఖీలు, సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు ప్రమాదాల నివారణలో కీలకంగా నిలిచాయని చెప్పారు. హైదరాబాద్‌ను మరింత సురక్షితమైన, నిజంగా గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన కోరారు. మొత్తం మీద హైదరాబాద్ పోలీసులు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు చేసిన హెచ్చరికలు సత్ఫలితాలు ఇచ్చినట్లేనని అనుకోవాలి. అందుకే శభాష్ పోలీస్.

# టెంపరేచర్స్ మైనస్ కు పడిపోతాయా? ఏంది




**హైదరాబాద్ పెన్ పవర్:** చలిగాలుల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. మరికొన్ని రోజుల పాటు చలితీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత నెల రోజుల నుంచి చలితీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఉత్తరాది నుంచి మొదలు పెడితే దక్షిణాది వరకూ అన్ని ప్రాంతాల్లో గడ్డకట్టుపోయే పరిస్థితి నెలకొంది. చేతుల కొంకర్లు పోతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంట్లో ఉన్నప్పటికీ చలితీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. మరో రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఇదే రకమైన చలిగాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

**పొగమంచుతో...**

ఆంధ్రప్రదేశ్ లోనూ చలితీవ్రత ఎక్కువగా ఉంది. పొగమంచు కూడా ఉదయం తొమ్మిది గంటల వరకూ వీడటం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో మైనస్ డిగ్రీలకు కూడా పడిపోయే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. అలాగే ఉత్తరాంధ్రతో పాటు కోస్తాంధ్రలోనూ చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. రాయలసీమలోనూ చలి ఎక్కువగా కనపడుతుంది. దీంతో అన్ని ప్రాంతాల ప్రజలు చలిగాలుల తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో పొగమంచు వల్ల ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రాణాలు కోల్పోయే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది.


**సాధారణంకంటే...**

ఇక తెలంగాణలో చలి తీవ్రత మరింత ఎక్కువగా కనిపిస్తుంది. ఉత్తర తెలంగాణలో చలితీవ్రత పెరిగింది. అనేక జిల్లాల్లో సింగిల్ డిజిట్ టెంపరేచర్స్ దాటడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చలిమంటలతో తమ శరీరాన్ని వెచ్చబుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో విద్యుత్తు వినియోగం కూడా గణనీయంగా తగ్గింది. ఉదయం, రాత్రి వేళల్లో ఫ్యాన్లు వేసుకోవడానికి కూడా భయపడిపోతున్నారు. చలికి గజగజ వణికపోతున్నారు. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీలో 5.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

# బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త... దేశవ్యాప్తంగా ఉచిత వైఫై కాలింగ్ సేవలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) తమ కస్టమర్ల కోసం కీలకమైన సేవను అందుబాటులోకి తెచ్చింది. జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ వైఫై (ఎశీఔఱఖీఱ) సేవలను ప్రారంభించింది. ఈ సేవలు బీఎస్ఎన్ఎల్ కస్టమర్లందరికీ ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే అందుబాటులో ఉంటాయి. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి.మొబైల్ సిగ్నల్ సరిగా లేని బేస్‌మెంట్‌లు, బహుళ అంతస్తుల భవనాల లోపలి భాగాలు, మారుమూల ప్రాంతాల్లో స్పష్టమైన వాయిస్ కాల్స్ అందించడమే ఈ టెక్నాలజీ ప్రధాన లక్ష్యం. వినియోగదారులు తమకు అందుబాటులో ఉన్న బీఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ లేదా ఇతర ఏదేని వైఫై నెట్‌వర్క్‌ను ఉపయోగించి, తమ ఫోన్‌లోని సాధారణ డయలర్ నుంచే నేరుగా కాల్స్ చేసుకోవచ్చు. దీనికోసం ప్రత్యేకంగా ఎలాంటి యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం లేదు.దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌ను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగానే ఈ వాయిస్ ఓవర్ వైఫై సేవలను తీసుకొచ్చినట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "దేశవ్యాప్తంగా, ముఖ్యంగా సరైన సేవలు లేని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు" అని పేర్కొంది.

ఈ సేవలను పొందడానికి వాయిస్ ఓవర్ వైఫైకి సపోర్ట్ చేసే స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుంది. ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి 'వైఫై కాలింగ్' ఆప్షన్‌ను ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కొత్త సేవతో బీఎస్ఎన్ఎల్ కూడా జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా వంటి ప్రైవేట్ టెల్కోల సరసన చేరినట్లయింది.




# న్యూ ఇయర్.. మందుబాబులు అడ్డంగా బుక్కయ్యారుగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కు హైదరాబాద్ లో చాలా మంది మద్యం సేవించి బుక్ అయ్యారు. నిన్న రాత్రంతా పోలీసులు నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో ముందు నుంచి పోలీసులు హెచ్చరిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని హెచ్చరించారు. అలాగే హైదరాబాద్ లో నిన్న రాత్రి పది గంటల నుంచి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ప్రారంభించారు. ప్రతి చోట పోలీసులు వాహనాలను అడ్డుకుని దానిపై వస్తున్న వారికి పరీక్షలను నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి ఉత్సాహం చూపిన అనేక మంది పోలీసుల దెబ్బకు బుక్ అయిపోయారు.హైదరాబాద్ లో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. నిన్న రాత్రి ఒంటి గంట వరకూ నూతన సంవత్సర వేడుకలు జరుగుతూనే ఉన్నాయి. 2026 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే నగరవాసులు అనేక చోట్ల వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గేటెడ్ కమ్యునిటీల్లో రాత్రి వరకూ వేడుకలన నిర్వహించుకుని కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. తమ కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులను కలుపుకుని ఈ వేడుకులను జరుపుకున్నారు. అయితే అనేక చోట్ల పోలీసుల ఆంక్షలను మాత్రం అమలులో పెట్టలేక వేడుకలను రోడ్డుమీద జరుపుకుందామని వచ్చిన వారు కూడా బుక్ అయ్యారు.

**పన్నెండు వందలకు పైగా కేసులు...**

పోలీసులు విస్తృత్తంగా ఒక్క హైదరాబాద్ నగరంలో దాదాపు 36 చోట్ల తనిఖీలను నిర్వహించారు. ముందు నుంచి పోలీసులు హెచ్చరిస్తూనే ఉన్నారు. తాగి నడిపితే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు. అయితే పోలీసుల హెచ్చరికలు వారి చెవికెక్కలేదు. ప్రజల భద్రత దృష్ట్యా మద్యం తాగి రోడ్డు మీదకు రావద్దని చెప్పినా వినలేదు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే దాదాపు పన్నెండు వందలకు పైగా కేసులు బుక్ అయినట్లు చెబుతున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు. ఇక డ్రగ్స్ పై కూడా పోలీసులు ఉక్కుపాదం మోపారు. వనస్థలి పురంలో మద్యం మత్తులో రోడ్డు మీద హల్ చల్ చేశాడు. తాను తాగి బండి నడపకపోయినా పోలీసులు తనపై కేసు నమోదు చేశారంటూ రోడ్డుపై అడ్డంగా పడుకున్నాడు. తెల్లవారు జాము వరకూ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి.

# రేవంత్ సర్కార్ పై గ్రౌండ్ లెవెల్లో రిపోర్టు ఎలా ఉందంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటయి ఉండి ఉండవచ్చు. మహిళలు, రైతుల్లో అసంతృప్తి ఉంది. నిరుద్యోగులు కూడా సంతృప్తిగా లేరు.

**రెండుసార్లు ఖచ్చితంగా అధికారం...**

కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. 2028 లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగాల్సిన సమయంలో 2026లోకి మరికొద్ది గంటల్లో అడుగు పెట్టబోతున్నాం. అంటే చివరి ఏడాది ఎన్నికల సంవత్సరం. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు సమయం ఉంది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న ప్పటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**మిగిలిపోయిన హామీలను...**

మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంతృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. ఈసారి బీసీల ఓటు బ్యాంకు ఏ పార్టీ గెలుపునకు అయినా కీలకంగా మారనుండటంతో 2026లో రేవంత్ సర్కార్ తీసుకునే ప్రతి నిర్ణయమూ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించక మానదు. అలాగే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన వాటిని కూడా ఈ ఏడాది అమలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే పార్టీకి నష్టం చేకూరే అవకాశముంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ సర్కార్ కు ఈ ఏడాది అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలత పెరుగుతుందా? అన్నది తేలనుంది.

# ఎయిరిండియా పైలెట్ వద్ద మద్యం వాసన... కెనడాలో నిర్బంధించిన అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎయిరిండియాకు చెందిన ఓ పైలట్ కెనడాలో అధికారులకు పట్టుబడ్డాడు. అతని నుంచి మద్యం వాసన వస్తుండటంతో వాంకోవర్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన కారణంగా ఢిల్లీకి బయలుదేరాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యమైంది.వివరాల్లోకి వెళితే, డిసెంబర్ 23న క్రిస్మస్ సమయంలో ఈ ఘటన జరిగింది. వాంకోవర్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ూ×186 విమాన పైలట్, విధులకు హాజరయ్యే ముందు అతడి వద్ద మద్యం వాసన వచ్చింది. దీన్ని గమనించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది, వెంటనే కెనడా అధికారులకు సమాచారం అందించారు. వారు సదరు పైలట్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్టు నిర్వహించగా, అందులో అతను విఫలమయ్యాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ ఘటనపై ఎయిరిండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "డిసెంబర్ 23న వాంకోవర్-ఢిల్లీ విమానం (ూ×186) ఆలస్యమైంది. విమానం బయలుదేరడానికి ముందు, పైలట్ ఫిట్‌నెస్‌పై కెనడా అధికారులు ఆందోళన వ్యక్తం చేయడంతో అతడిని విమానం నుంచి దించేశాం. భద్రతా నిబంధనల ప్రకారం వెంటనే మరో పైలట్‌ను ఏర్పాటు చేశాం. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని తెలిపింది.స్థానిక అధికారుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యేంత వరకు సదరు పైలట్‌ను ఫ్లయింగ్ డ్యూటీల నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించింది. నిబంధనల ఉల్లంఘనపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తామని, విచారణలో దోషిగా తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ పునరుద్ఘాటించింది.

## కొత్త ఏడాది తొలి రోజు పసిడి ప్రియులకు గుడ్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగారం ధరలు మరింత తగ్గనున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. కొత్త ఏడాది తొలి రోజు మాత్రం పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ అందింది. గత మూడు రోజుల నుంచి పసిడి ధరలు తగ్గుతున్నాయి. వెండి ధరల్లో కూడా భారీగా పతనం కనిపిస్తోంది. బంగారం ధరలు తగ్గాయని భావిస్తే మాత్రం అది ఇంకా మధ్యతరగతి ప్రజలకు మాత్రం అందుబాటులోకి రాలేదు. ధరలు ఇంకా తగ్గితేనే మధ్యతరగతి, వేతన జీవులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. అయితే కొత్త ఏడాది తొలి రోజున మాత్రం బంగారం, వెండి ధరలు తగ్గుదల పట్టడంతో పసిడిప్రియులు ఒకరకంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఏడాది కూడా ధరలు తగ్గుతాయని తాము భావించలేదని చాలా మంది చెబుతున్నారు.

**ఇంకా అందుబాటులోకి...**

ప్రస్తుతం బంగారం, వెండి ధరలు తగ్గుతున్నప్పటికీ ఇంకా అందనంత దూరంలోనే ఉన్నాయని చాలా మంది అభిప్రాయం. అయితే మార్కెట్ నిపుణుల అంచనా మేరకు ధరలు తగ్గినప్పుడే కొనుగోలు చేయడం మంచిదని సూచిస్తున్నారు. ధరలు తగ్గుతాయని ఇంకా వేచి చూస్తే మళ్లీ ధరలు పెరిగే అవకాశముంటుందని వారు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో ధరల ఒడిదుడుకులు, ద్రవ్యోల్బణం, డాలర్ తో రూపాయి తగ్గుదల, విదేశాల్లో నెలకొన్న మాంద్యం, అమెరికాలో ఫెడరల్ రేట్ల ప్రభావం వంటివి బంగారం, వెండి ధరల్లో మార్పునకు కారణమవుతున్నాయి. రానున్న కాలంలో ధరలు మరింత పెరుగతాయన్న అంచనాల నేపథ్యంలో త్వరపడి కొనుగోలు చేయడం మంచిదని సూచిస్తున్నారు.

**సీజన్ కాకపోయినా...**

పెళ్లిళ్ల సీజన్ ప్రస్తుతం లేకపోయినా ధరలు మాత్రం అదుపులో ఉండటం లేదు. వెండి ధరలు కూడా పెరుగుతున్నాయి. అయితే ధరలు పెరగడం, తగ్గడం అనేది అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. ఈరోజు దేశంలో బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. మూడు రోజుల్లోనే బంగారం ధర ఐదు వేల రూపాయల వరకూ తగ్గింది. ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,23,640 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,34,880 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 2,56,900 రూపాయలుగా నమోదయింది. మధ్యాహ్నానికి బంగారం, వెండి ధరల్లో మార్పు ఉండవచ్చు

## కొత్త ఏడాది అమలులోకి వచ్చే నిబంధనలు ఇవే




**హైదరాబాద్ పెన్ పవర్:** నూతన సంవత్సరం ప్రవేశించింది. 2026 సంవత్సరంలోకి అడుగుపెట్టాం. అయితే అదే విధంగా ఈ ఏడాది అనేక ఆర్థిక విధానమైన మార్పులు నేటి నుంచి అమలులోకి రానున్నాయి. బ్యాంకింగ్ సేవలతో పాటు డిజిటల్ లావాదేవీలు, పన్ను చెల్లింపులతో సహా అనేక విభాగాల్లో కొత్త నిబంధనలను నేటి నుంచి అమలులోకి వచ్చేశాయి. అవేంటో తెలుసుకోవాలనుకుందా... అయితే.. ఈ స్టోరీ చదివేయండి...ప్రధానంగా ఆన్ లైన్ మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై పర్యవేక్షణను మరింత పెంచనుంది. అలాగే వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి మెసేజింగ్ యాప్ ల కోసం సిమ్ వెరిఫికేషన్ లను కూడా కఠినతరం చేసింది. ఆన్ లైన్ మోసాలను అరికట్టేందుకు ఈ చర్యలను చేపట్టింది.

**బ్యాంకు లావాదేవీలపై...**

ఇక నేటి నుంచి బ్యాంకుల్లో కూడా క్రెడిట్, డెబిట్ కార్డు నిబంధనలు సవరించనున్నారు. వీటిని ఆ యా బ్యాంకులు అధికారికంగా తమ కస్టమర్లకు తెలియజేయనున్నాయి. అదే సమయంలో నేటి నుంచి ఫ్రిడ్జ్ లు, టెలివిజన్లు, ఎల్.పి.జి గ్యాస్ స్టవ్ లు, కూలింగ్ టవర్లకు కేంద్ర ప్రభుత్వం స్టార్ లేబుళ్లను తప్పనిసరి చేసింది. ఖచ్చితంగా ఇంధన వినియోగానికి ఉపయోగపడే స్టార్ లేబుళ్లను విస్తృతంగా తనఖీలను కూడా నిర్వహించనుంది. ఖచ్చితంగా నిబంధనలను కూడా ఇక కఠినతరం చేయనుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. బ్యాంకులు క్రెడిట్ కార్డులు ఇప్పటి వరకూ నెలకు ఒకసారి తమ కస్టమర్లకు సంబంధించిన వివరాలను ప్రతి పక్షం రోజులకు ఒకసారి అప్ డేట్ చేసేవి.

**నేటి నుంచి ధరలు పెరిగే...**

ఇకపై వారానికి ఒకసారి అప్ డేట్ చేయనున్నారు. క్రెడిట్ స్కోరు ప్రకారమే రుణాల మంజూరు లభించనుంది. ఇక పాన్, ఆధార్ కార్డును లింకు చేయడం నిన్నటితో పూర్తి కావాల్సి ఉంది. అయితే అలా లింకు చేయని వారికి బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలను పొందేందుకు ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వ పథకాలు కూడా లింకు చేయని వారికి అందవు. ఆధార్ తో పాన్ కార్డు లింక్ చేయకపోతే నేటి నుంచి పాన్ కార్డులు పనిచేయవని ముందుగానే కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. కార్ల ధరలు నేటి నుంచి పెరగనున్నాయి. ఏసీలు, ఫ్రిడ్జ్ ల ధరలు కూడా పెరుగుతాయి. నేటి నుంచి ఆదాయపు పన్ను చెల్లింపు దారులకు ఐటీఆర్ ఫారాలు అందుబాటులోకి రానున్నాయి. అందుకే ప్రజలు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని కోరుతున్నారు.

## తిరుమలలో మూడ్రోజుల్లో 1.77 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

- **తిరుమలలో కొనసాగుతున్న వైకుంఠ ద్వార దర్శనాలు**
- **తొలి మూడు రోజులు ఈ-డిప్ టోకెన్ల భక్తులకు మాత్రమే అనుమతి**
- **అనంతరం టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు అనుమతి**
- **జనవరి 8 వరకు కొనసాగనున్న వైకుంఠ ద్వార దర్శనాలు**

**హైదరాబాద్ పెన్ పవర్:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు పరిపూర్ణ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. తొలి మూడు రోజుల్లో (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,77,337 మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ఈ దర్శనాలు జనవరి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రారంభమైన ఈ దర్శనాల్లో, మొదటి మూడు రోజులు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే అనుమతించారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల వద్ద టోకెన్లను స్కాన్ చేసి భక్తులను దర్శన క్యూలైన్లలోకి పంపించారు. గురువారం నాడు సాయంత్రం 5 గంటల సమయానికి 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత, టోకెన్లు లేని సాధారణ భక్తులను (సర్వదర్శనం) వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. వీరిని అక్టోపస్ భవనం వద్ద నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి పంపిస్తారు. టీటీడీ చేసిన ఏర్పాట్లతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా దర్శనం చేసుకుంటున్నారు.

## జానారెడ్డికి రేవంత్ రెడ్డి పరామర్శ.. సీనియర్ నేతకు ఏమైంది?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించా రు. హైదరాబాద్‌లోని జానా రెడ్డి నివాసానికి ఒక్కరే వెళ్లిన.. సీఎం రేవంత్ రెడ్డి..ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సుమారు 40 నిమిషాల పాటు అక్కడే ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. దీంతో ఇప్పటి వరకు జానారెడ్డి గురించి ఎవరికీ తెలియని విషయం ఒకటి వెలుగు చూసింది. జానా రెడ్డి వయసు రీత్యా.. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఇటీవలే ఆయనకు మోకాలి శస్త్ర చికిత్స జరిగింది. దీంతో ఆయన రెస్టు తీసుకుంటున్నారు.

ఈ విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఆయనను పరామర్శించేందుకు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు.. సభా సమయం గురించి కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్న జానారెడ్డి తొలుత అన్నగారు ఎన్టీఆర్ హయాంలో ఆయన పిలుపు మేరకు రాజకీయాల్లోకివచ్చారు. అన్నగారి మంత్రి వర్గంలో రవాణా శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. తర్వాత.. అనూహ్యంగా కాంగ్రెస్ బాటపట్టిన జానారెడ్డి.. మర్రి చెన్నారెడ్డి, జనార్దన్‌రెడ్డి సహా వైఎస్ రాజశేఖరరెడ్డి లకు చేరువయ్యారు. తన పనితీరుతోనే ఆయన సమాధానం చెప్పేవారు. ముఖ్యంగా రాజకీయాల్లో హుందాగా వ్యవహరించేవారు. తెలంగాణ వాది అయినప్పటికీ.. బీఆర్ఎస్ పార్టీలో ఆయన చేరక పోవడం గమనార్హం. అనేక ఆఫర్లువచ్చినా.. ఆయన బీఆర్ఎస్ వైపు వెళ్లకుండా.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. తర్వాత.. ఆయన హోం శాఖ మంత్రిగా పనిచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా కూడా కాంగ్రెస్ హయాంలో పనిచేశారు. ఇక, తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలినాళ్లలో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఆయన పలు సందర్భాల్లో ఖండించారు. ముఖ్యంగా సొంత ప్రభుత్వంపై చేసే విమర్శలను కూడా తోసిపుచ్చేవారు.

**కుమారుడి భవిష్యత్తుపై చర్చ!**

ప్రస్తుతం జానారెడ్డి కుమారుడు జైవీర్ రెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో తన వారసుడిని మంత్రిగా చూడాలని జానారెడ్డి కలలు కనేవారు. తొలి ప్రయత్నంలోనే సాధించాలని అనుకున్నారు. అప్పట్లో ఆయనపై సొంత నాయకులు కూడా విమర్శలు గుప్పించారు. అయితే.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటికి వచ్చినప్పుడు కూడా జైవీర్ రెడ్డి రాజకీయ భవితవ్యం గురించి చర్చించినట్టు తెలిసింది. దీనిపై రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని సమాచారం. కాగా.. జానారెడ్డి అన్ని పార్టీల్లోని నాయకులకు చేరువైన నేతగా గుర్తింపు పొందారు.

## క్రియేటర్ల ఆదాయంపై ఎలాన్ మస్క్ ఫోకస్



**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాను వదలకుండా సంపాదించే మార్గాలను వెతుకుతున్నాడు ట్విట్టర్‘ఎక్స్’ అధినేత ఎలన్ మస్క్. ప్రముఖ సోషల్ మీడియా యూట్యూబ్ కు సవాల్ విసిరేందుకు మస్క్ రెడీ అవుతున్నారు. ఇప్పటివరకూ ఆన్ లైన్ క్రియేటర్ ఎకానమీ లో ఏకచత్రాధిపత్యం వహించిన యూట్యూబ్ కు ఇప్పుడు గట్టి పోటీనిచ్చేందుకు ఎలన్ మస్క్ రెడీ అవుతున్నారట.. ఈయన నేతృత్వంలోని ‘ఎక్స్’ క్రియేటర్ల ఆదాయం విషయంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టడమే దీనికి ప్రధాన కారణం.

**ఆదాయం పెంపు దిశగా అడుగులు**

ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం.. ఎక్స్ లో క్రియేటర్ల కు ఇచ్చే రెవెన్యూ షేర్ ను గణనీయంగా పెంచాలని మస్క్ తన బృందాన్ని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రముఖ హ్యాండిల్స్ ఈ విషయాన్ని వెల్లడించడంతో నెటిజన్లలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. యూట్యూబ్ తో పోలిస్తే మెరుగైన ఆదాయం అందిస్తే.. క్రియేటర్లందరూ ఎక్స్ వైపు మళ్లే అవకాశం ఉందని విశ్లేషఖులు భావిస్తున్నారు.

**మస్క్ వ్యూహం ఏంటి?**

ఎక్స్ సోషల్ మీడియాను కేవలం అక్షరాలతో కూడిన మైక్రో బ్లాగింగ్ సైట్ గా మాత్రమే ఉంచకుండా ఒక ఎవ్రీథింగ్ యాప్ గా మార్చాలని మస్క్ లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టారు. యూట్యూబ్ తరహాలోనే సుదీర్ఘమైన వీడియోలను అప్ లోడ్ చేసే సౌలభ్యం కల్పించనున్నారు. ఇక క్రియేటర్ల కంటెంట్ ను ఎక్కువమందికి చేరవేసేలా అల్గోరిథం మార్చనున్నారు. అడ్వటైజింగ్ రెవెన్యూలో క్రియేటర్లకు ఇచ్చే వాటాను పెంచనున్నాడు. యూట్యూబ్‌లో అడ్వర్టైజింగ్ పాలసీలు, కఠినమైన రూల్స్‌తో విసిగిపోయిన క్రియేటర్లను ఆకర్షించడమే మస్క్ మాస్టర్ ప్లాన్ గా కనిపిస్తోంది.

**భారత్ లో ప్రభావం ఎంత?**

భారత్ వంటి భారీ మార్కెట్ లో క్రియేటర్ ఎకానమీ వేగంగా వృద్ధి చెందుతోంది. ప్రస్తుతం ఇక్కడి వ్లాగర్లు, టెక్ రివ్యూయర్లు పూర్తిగా యూట్యూబ్ పైనే ఆధారపడుతున్నారు. ఎక్స్ కనుక తెలుగు, హిందీ వంటి ప్రాంతీయ భాషా క్రియేటర్లకు ప్రోత్సాహకాలు అందిస్తే భారీ మార్పు ఖాయంగా కనిపిస్తోంది. భారత్ లో యూపీఐ వ్యవస్థ బలంగా ఉండడంతో ఆదాయ పంపిణీ ప్రక్రియ సులభతరం కానుంది.

**అసలైన సవాల్ అక్కడే..**

యూట్యూబ్ దశాబ్దాలుగా నిర్మించుకున్న వ్యవస్థను అధిగమించడం ఎక్స్‌కు అంత సులభం కాదు. కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాకుండా.. క్రియేటర్లకు అవసరమైన ఎనలిటిక్స్ టూల్స్, కాపీరైట్ ప్రొటెక్షన్, స్థిరమైన యాడ్ నెట్‌వర్క్‌ను ఎక్స్ అందించగలదా? అన్నది ఇప్పుడు మిగిలి ఉన్న ప్రశ్న. ఒకవేళ మస్క్ అనుకున్నట్లుగా పేఅవుట్లు భారీగా ఉంటే మాత్రం.. భవిష్యత్తులో క్రియేటర్లందరికీ ‘ఎక్స్‘ ఒక లాభదాయకమైన అడ్డాగా మారడంలో సందేహం లేదు.

## నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్ పై చార్జిషీట్?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో సంచలనంగా మారిన నకిలీ లిక్కర్ కేసుకు సంబంధించి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈ ఉదంతంలో సూత్రధారి అద్దేపల్లి జనార్దనరావు ఆయన బ్రదర్ నుంచి వైసీపీ నేత కం మాజీ మంత్రి జోగి రమేశ్ కు ప్రతి నెలా ముడుపులు ముట్టినట్లుగా ఆరోపణలు ఎదుర్కోవటం తెలిసిందే. దీనికి సంబంధించిన కేసుకు సంబంధించి సిట్ అధికారులు జోగి బ్రదర్ మీద సుమారు వంద పేజీలతో కూడిన సప్లిమెంటరీ చార్జిషీట్ ను దాఖలు చేశారు.విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించిన ఇందులో పలు ఆసక్తికర అంశాలున్నాయి. డిసెంబరు ఐదున సిట్ అధికారులు ఎనిమిది మంది నిందితులపై తొలి చార్జిషీట్ ను దాఖలు చేయగా.. తర్వాత ముగ్గురు నిందితులపై డిసెంబరు పన్నెండున తొలి సప్లిమెంటరీ చార్జిషీట్ ను సమర్థించారు. ఇందులో జోగి రమేశ్ ను ఏ18గా.. ఆయన సోదరుడు రామును ఏ19గా పేర్కొన్నారు.విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అద్దుపల్లి జనార్ధనరావు, ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావులతో జోగి రమేశ్ సోదరులకు ఉన్న బంధాన్ని వివరంగా పేర్కొన్నట్లుగా తెలుస్తోంది. అద్దెపల్లి సోదరుల నుంచి జోగి బ్రదర్స్ కు నెలకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ముడుపులు అందుకున్నట్లుగా పేర్కొన్నట్లు సమాచారం.

అంతేకాదు.. 2021 నుంచి నకిలీ మద్యాన్ని అద్దేపల్లి జనార్దన్ రావు ఎలా షురూ చేశారన్న వివరాల్ని కూడా చార్జిషీట్ లో పేర్కొన్నట్లు చెబుతున్నారు. ఈ కేసులో మొత్తం పదమూడు మందిపై అభియోగాలు నమోదయ్యాయి. 2023 – 25 మధ్య కాలంలో అద్దేపల్లి సోదరులు.. జోగికి మధ్య ఏకంగా ఏడు వేల ఫోన్ కాల్స్ సంభాషణలు జరిగిన విషయాల్ని పేర్కొన్నట్లుగా చెబుతున్నారు. చార్జిషీట్ లో పేర్కొన్న వెలుగు చూసిన కొన్ని అంశాలే సంచలనంగా మారిన వేళ.. మొత్తం వివరాలు వెలుగు చూస్తే? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

## తిరుమలకు వెళ్లే వారికి అలెర్ట్.. రద్దీ ఎలా ఉందంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. కొత్త సంవత్సరం కావడంతో పాటు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చిన భక్తులతో తిరుమల కిటకిటలాడుతుంది. గోవింద నామస్మరణలతో తిరుమల వీధులన్నీ మారుమోగిపోతున్నాయి. తిరుమలకు వచ్చే భక్తులను అలిపిరి టోల్ గేట్ వద్ద తనిఖీల కోసం చాలా సేపు వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వైకుంఠ ద్వార దర్శనాల కోసం ముందుగా బుక్ చేసుకున్న వారు తిరుమలకు చేరుకుని తమకు కేటాయించిన సమయంలో స్వామి వారిని దర్శించుకుంటున్నారు.

ాశ్రీంశీ =ఘుం – ుఱతీబఝశ్రీఖ : నేడు కూడా వైకుంఠ ద్వార దర్శనం.. వారికి మాత్రమే అనుమతి

**కొత్త ఏడాది తొలి రోజు...**

తిరుమలలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీవారి ఆలయం ముందు వేలాది మంది భక్తులు సందడి చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. లడ్డూ ప్రసాదాలు, మిఠాయిలు పంచుకున్నారు. కాగా తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. రేపటి నుంచి టోకెన్లు లేని భక్తులను కూడా దర్శనానికి అనుమతించనున్నారు. దీంతో ఈరోజు స్లాట్ లు కేటాయించిన భక్తులకు అవసరమైన వసతి గదులు వెంటనే దొరకడం కూడా కష్టంగా మారింది.

ాశ్రీంశీ =ఘుం – ుఱతీబఝశ్రీఖ : తిరుమలకు నేడు వెళు తున్న వారికి హై అలెర్ట్

**వైకుంఠ ద్వార దర్శనాలకు...**

ఈరోజు తిరుమలలోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చేపట్టారు. శ్రీవారి సేవకుల ద్వారా వారికి అన్నప్రసాదాలను, మజ్జిగ, పాలు, మంచినీటిని పంపిణీ చేస్తున్నారు. తిరుమలలోని శ్రీవారిని దర్శించుకునేందుకు తోపులాల లేకుండా స్వామి వారిని దర్శించుకున్నారు. నిన్న ఒక్కరోజు తిరుమలకు దాదాపు 7ట,256 భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, హుండీ ఆదాయం మూడు కోట్లకుపైగానే వచ్చిందని అధికారులు తెలిపారు.

# రూ.600 లంచానికి ఏడాది జైలు శిక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** కోట్లకు కోట్లు లంచాలుగా మింగేసే వారినే నిరూపించలేని.. శిక్ష వేయించలేని వ్యవస్థలో ఉన్నాం.. కానీ రూ.600 లంచం తీసుకున్న ఓ చిరు ఉద్యోగిని పక్కా సాక్ష్యాలతో కటకటాలకు పంపి నేరం రుజువు చేయించి మరీ శిక్ష వేయడం.. కోర్టు డబ్బుల కంటే అవినీతిని హైలెట్ చేయడంతో ఈ కేసు దేశంలో సంచలనం సృష్టించింది.అవినీతికి మొత్తం ఎంత అనేది ముఖ్యం కాదు.. ఆ ఉద్దేశమే నేరమని పట్నా హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది.. కేవలం రూ.600 లంచం తీసుకున్న కేసులో ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఏడాది కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తూ న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరికగా నిలిచింది.



**అసలేం జరిగింది.**

ఈ కేసు 2011లో జరిగింది. ఆదాయపు పన్ను శాఖలో అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఒక ఉద్యోగి.. ఒక పౌరుడికి రావాల్సిన ట్యాక్స్ రీఫండ్ ను ప్రాసెస్ చేయడానికి రూ.600 లంచం డిమాండ్ చేశాడు. తన ధర్మం ప్రకారం చేయాల్సిన పనికి డబ్బు అడగడంతో ఆగ్రహించిన బాధితుడు వెంటనే సీబీఐ అధికారులను ఆశ్రయించాడు.

**రంగంలోకి దిగిన సీబీఐ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత**

బాధితుడి ఫిర్యాదు మేరకు సీబీఐ అధికారులు పక్కా వ్యూహంతో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. రసాయనాలు పూసిన నోట్లను బాధితుడికి ఇచ్చి పంపగా.. ఆ ఉద్యోగి సదురు మొత్తాన్ని తీసుకుంటుండగా.. అధికారులు రెడ్ హ్యాండెగ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో రికార్డ్ చేసిన ఆడియో, వీడియో దృశ్యాలు .. నిందితుడి వేలిముద్రలు, వాయిస్ శాంపిల్స్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ లో పరీక్షించి నేరాన్ని నిర్ధారించారు.

**12మంది సాక్షులు.. తిరుగులేని ఆధారాలు**

ఈ కేసు విచారణలో భాగంగా మొత్తం 12 మంది సాక్షులను న్యాయస్థానం విచారించింది. సీబీఐ అధికారులు సమర్పించిన సాక్ష్యాలు అత్యంత విశ్వసనీయంగా ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. నిందితుడు ప్రజా సేవకుడు అయ్యి ఉండి కూడా తన బాధ్యతను విస్మరించి లంచం ఆశించడం క్షమించరాని నేరం అని కోర్టు పేర్కొంది.

**నేరం నేరమే.. కోర్టు ఘాటు వ్యాఖ్యలు..**

విచారణ సందర్భంగా నిందితుడి తరుపు లాయర్లు లంచం మొత్తం చాలా తక్కువ అని వాదించినప్పటికీ పట్నా హైకోర్టు దాన్ని తోసిపుచ్చింది. “లంచం మొత్తం ఎంత అనేది ఇక్కడ ముఖ్యం కాదు. అది ఒక రూపాయి అయినా లేదా ఒక కోటి రూపాయలు అయినా, అవినీతి అన్నది వ్యవస్థను దెబ్బతీసే పెద్ద నేరమే. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఉండాలి“ ద అని న్యాయస్థానం స్పష్టం చేసింది. అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం.. నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న నిందితుడు వెంటనే లొంగిపోవాలని.. మిగిలిన శిక్షా కాలాన్ని జైలులో గడపాలని ఆదేశించింది.ఈ తీర్పుతో సామాన్య ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పెరగడమే కాకుండా.. చిన్న మొత్తమే కదా అని లంచాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గట్టి సందేశం అందింది. అవినీతిపై రాజీ పడకూడదనే పౌర సమాజ ఆకాంక్షను ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది.

# నిమిషానికి 2లక్షల పిజ్జాలు, 1,336 బిర్యానీల ఆర్డర్...న్యూఇయర్ రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తుళ్ళింతలు, కేరింతల హోరు నడుమ దేశ ప్రజలు పాత సంవత్సరానికి అల్విదా...కొత్త సంవత్సరానికి వెల్ కమ్ పలికారు. డిసెంబర్ 31 దేశంలో పలు మెట్రోపాలిటిన్ నగరాలు, పట్టణాలు, గ్రామాలు కూడా న్యూఇయర్ వేడుకలతో దద్దరిల్లిపోయాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో బీర్లు ఏర్లుగా పొంగిపొర్లాయి. పబ్ లు గానా బజానాలతో మోతెక్కాయి. ఏటా డిసెంబర్ 31న ఈ వేడుకలు తప్పనిసరి. ఇదంతా విశేషం కాదు కానీ...దేశంలో డిసెంబర్ 31న రికార్డ్ స్థాయిలో ఫుడ్ లవర్స్ బిర్యానీ, పిజ్జాలు ఆర్డర్లిచ్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే...డిసెంబర్ 31న ఫుడ్ లవర్స్ వివిధ తిళ్ళు ఆర్డర్ పెట్టినా...బిర్యానీదే టాప్ అట. దేశంలోనే టాప్ ఆర్డర్ లో బిర్యానీ నిలుస్తోందని ఆన్ లైన్ ఫుడ్ సర్వ్ చేసే స్విగ్గీ ప్రకటించింది. ప్రతి నిమిషానికి అక్షరాల 2 లక్షల పిజ్జాలు, 1,336 బిర్యానీల ఆర్డర్ చేశారంటే మన తిండిప్రియుల సత్తా ఏంటో తెలుస్తోంది.న్యూఇయర్ వేడుకలు...డిసెంబర్ 31 సాయంత్రం నుంచే ప్రారంభం అయ్యాయి. మందుబాబులు రెచ్చిపోయి రచ్చరంబోలా చేశారు. క్లబ్ లలో పబ్ లలో ఆట పాట గానా బజానాలకు అంతేలేదు. ఆకాశమే హద్దుగా...సమయం లేదు మిత్రమా అన్నట్లు ఫుల్ ఫన్ స్టార్మ్ లో మునిగితేలారు. మెట్రె నగరాలు...పాట్నా, సూరత్, వడోదరా, నాగపూర్, జైపూర్, పూణే, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో సాయంత్రం నుంచే హంగామా షురూ చేసేశారు. అప్పట్నుంచే బిర్యానీ, పిజ్జాలు, కేకులు, బర్గర్లను రెచ్చిపోయి ఆర్డర్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో రోడ్లపైనే న్యూఇయర్ కేకులు అమ్మకాలకు పెట్టారు. చాలా మంది వినియోగదారులు క్వాలిటీ ఉన్న కేకులే కావాలని వాటికోసమే ఎగబడ్డం కనిపించింది.బిర్యానీ, పిజ్జాలే కాకుండా...బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో రసమలై, గులాబ్ జామూన్ లను కూడా ఇబ్బడి ముబ్బడిగా ఆర్డర్లు పెట్టారు. రెస్టారెంట్లన్నీ హౌస్ ఫుల్ అయ్యాయి. స్విగ్గీ దేశవ్యాప్తంగా విస్తృతంగా తన సేవలు అందించింది. అయితే ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బిర్యానీ అన్నిటికన్నా టాప్ లో నిలిచింది. రాత్రి 7.30 గంటల సమయంలోనే రికార్డు స్థాయిలో 2,18,336 ఆర్డర్లు వచ్చాయి. టైమ్ గడుస్తున్న కొద్దీ డిమాండ్ అంతకంతకు పెరిగిపోయినట్లు స్విగ్గీ తెలిపింది. రాత్రి 8 గంటల సమయంలో కేవలం ఒక నిమిషంలో 1,336 ఆర్డర్లు బుక్ అయినట్లు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. భువనేశ్వర్ లో ఓ కస్టమర్ సింగిల్ ఆర్డర్ లో 16కేజీల బిర్యానీ ఆర్డర్ ఇచ్చారంటే ....క్రేజీ ఏ రేంజిలో ఉందో అర్థమవుతోంది. అలాగే పిజ్జాలు, బర్గర్లకు కూడా పోటాపోటీగా ఆర్డర్లు పెడుతునే ఉన్నారు. రాత్రి 8.30 గంటల సమయంలో 2.18 లక్షల పిజ్జాలు డెలివరీ అయ్యాయి. బర్గర్లు 2.16 లక్షల దాకా డెలివరీ చేశారు. దేశంలో తిండి ప్రియుల కోరికలు ఏ స్థాయిలో ఉందో ఈ ఆర్డర్లను పరిశీలిస్తే అర్థమవుతుంది.

వ్యక్తిగత ఆర్డర్లు కూడా ఇదే స్థాయిలో ఉండటం విశేషం. బెంగళూరులో ఓ కస్టమర్ వంద బర్గర్లను ఆర్డరిచ్చి తన జిహ్వాచాపల్యాన్ని ప్రదర్శిస్తే....గోవాకు చెందిన మరో భోజన ప్రియుడు ఏకంగా 39 పెద్ద పెద్ద కబాబ్ లు, టిక్కాలను ఆర్డరిచ్చాడు. గుర్ గావ్ లో ఓ వ్యక్తి 18 బాక్సుల బ్రౌనీ, ప్లమ్ కేకులకు కావాలన్నాడు. నాగపూర్ లో నిన్న ఒక్క రోజే ఓ వ్యక్తి 93 సార్లు ఫుడ్ అయిటెమ్స్ ఆర్డరిచ్చాడు. సూరత్ కు చెందిన ఓ వినియోగదారుడు కాస్త విభిన్నంగా 22 రెస్టారెంట్లలో ఫుడ్ ఆర్డరిచ్చాడు. ఈ వింతలు విశేషాలన్నీ కేవలం డిసెంబర్ 31న నాడే జరగడం మరో విశేషం. ఇక బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో స్విగ్గీ డొనట్స్ ఆర్డర్లలో రికార్డు సృష్టించింది. అహమ్మదాబాద్, లక్నో, జైపూర్ లలోనూ ఆర్డర్లు పిచ్చెక్కించాయి. వడోదర, చండీఘర్ నగరాల్లో తలో 30 పార్టీలు గ్రాండ్ గా జరిగాయి.ముంబైలో ఓ కస్టమర్ దాదాపు లక్షరూపాయల దాకా బిల్లు చేశాడు. చెన్నైలో 50శాతం, పూణేలో 61.3శాతం డైనింగ్ బిల్లులు చెల్లించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

చివరాఖరికి తెలిసొచ్చేదేమంటే...మనవాళ్ళు మహా తిండిప్రియులు. వేడుకలొస్తే తినడం కాదు...తినడం కోసమే వేడుకలు అన్నట్లుంటారు. 2026 కొత్త సంవత్సరం భోజనప్రియుల రికార్డులతో ఎంట్రీ ఇవ్వడం విశేషం.

# అదిరే టెస్టులో వందేభారత్ ‘స్లీపర్’ ఇట్టే పాస్.. తెలిస్తే వావ్ అనేస్తారు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ 2025లోనూ అందుబాటులోకి రాలేదు. ఈ హైస్పీడ్ ట్రైన్ కోసం అంతా ఎదురుచూస్తున్న వేళ.. దీనికి సంబంధించిన ఆసక్తికర అంశాన్ని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా వెల్లడించారు. గంటకు 180కిలోమీటర్ల వేగంతో వందే భారత్ స్లీపర్ దూసుకెళ్లింది. అంతేనా..అంతకు మించిన మరో ముచ్చట కూడా ఉంది. ఇంత హైస్పీడ్ లోనూ ఎలాంటి కుదుపుల్లేకుండా వందే భారత్ ఇంజిన్ తన సత్తాను చాటింది. ఇందుకు పెట్టిన కఠినపరీక్షలో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యింది.తాజాగా వందే భారత్ స్లీపర్ కు రైల్వే భద్రత కమిషనర్ సమక్షంలో దీనికి తుది పరీక్షలు నిర్వహించారు. రాజస్థాన్ లోని కోటా నుంచి మధ్యప్రదేశ్ లోని నాగ్దా మధ్య నడిపిన వందే భారత్ స్లీపర్ ట్రైన్ గంటకు 180కి.మీ. వేగాన్ని టచ్ చేసింది. ఇంత వేగంలో ట్రైన్ లోని బెర్తు వద్ద గాజు గ్లాసులో నీళ్లు నింపి.. ఒకదానిపై మరొకటి ఉంచినా ఏ మాత్రం తొణకని వైనం అందరిని ఆకర్షిస్తోంది.ఏదో మాటలతో చెప్పకుండా.. దీనికి సంబంధించిన వీడియోను కేంద్ర రైల్వే మంత్రి సోషల్ మీడియాలో షేర్ చేశారు. హైస్పీడ్ లో ట్రైన్ ప్రయాణించే వేళలో స్థిరత్వం ఎలా ఉంది? కుదుపులు ఏమైనా ఉన్నాయా? జర్కులు ఏమైనా ఉన్నాయా? అన్న అంశాలతో పాటు బ్రేకులు ఎలా పని చేస్తున్నాయి? భద్రత ప్రమాణాల మాటేమిటి? అన్న అన్ని ప్రశ్నలకు వందే భారత్ స్లీపర్ ట్రైన్ వావ్ అనిపించేలా పెర్ ఫార్మ్ చేసింది.తాజాగా పరీక్షించిన ట్రైన్ లో పదహారు బోగీలతో నడిపారు. వీటికి



ఆకర్షణీయమైన ఇంటీరియర్.. స్లీపర్ బెర్తులు.. ఆధునాతన సస్పెన్షన్ వ్యవస్థ మాత్రమే కాదు.. మోడ్రన్ బాత్రూంలు.. ఫైర్ ను ఇట్టే గుర్తించే సిస్టం ఈ ట్రైన్ సొంతం. నిజానికి సార్వత్రిక ఎన్నికలకు ముందే ఈ ట్రైన్ పట్టాలు ఎక్కుతుందని భావించారు. కానీ.. అది జరగలేదు.చివరకు 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ ట్రైన్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న అంచనాలు వ్యక్తమైనా.. అవేమీ వాస్తవరూపంలోకి రాలేదు. చూస్తుండగానే 2025 కూడా గడిచిపోయింది. కొత్త సంవత్సరంలో అడుగు పెట్టిన వేళ.. కనీసం ఏ ఏడాదైనా వందే భారత్ స్లీపర్ ప్రయాణికుల కోసం పట్టాలెక్కుతుందా? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే.. ఈ ట్రైన్ ను ఎప్పటి నుంచి తీసుకొస్తున్న విషయాన్ని రైల్వే శాఖ ఇప్పటికి ఎలాంటి ప్రకటన చేయలేదు.

# గిగ్ వర్కర్ల సమ్మె మాటకు ‘టిప్’ తో కొట్టిన సంస్థలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏది ఏమైనా యాపారం యాపారమే. చేతిలో డబ్బులున్నోడు ఏమైనా చేస్తాడు.. ఎలాంటి పరిస్థితిని అయినా ఇట్టే డీల్ చేస్తాడన్న మాటకు తగ్గట్లే.. తాజాగా ఈకామర్స్ సంస్థలు చేతల్లో చూపించాయి. కొన్నేళ్ల క్రితం వరకు గిగ్ వర్కర్ల గురించి ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఎప్పుడైతే ఈ–కామర్స్ సంస్థల జోరు పెరిగిందే.. డెలివరీ బాయిస్ వ్యవహారం అంతకంతకూ ప్రాధాన్యత సంతరించుకోవటమే కాదు.. వారి గురించి ప్రభుత్వాలు సైతం ఆలోచించే పరిస్థితి.కోట్లాది రూపాయిలు ఆర్జిస్తున్నా.. తమకు ఇచ్చే డెలివరీ చార్జీల విషయంలో సంస్థలు వ్యవహరించే తీరుకు విసిగిన గిగ్ వర్కర్లు.. ఏడాది మొత్తంలో కీలకమైన డిసెంబరు 31ను టార్గెట్ గా పెట్టుకున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగుతామని గిగ్ వర్కర్లు వార్నింగ్ ఇచ్చేశారు. దీంతో.. డిసెంబరు 31 గండాన్ని ఎలా ఈ–కామర్స్ సంస్థలు ఎలా అధిగమిస్తాయన్న ఉత్కంట నెలకొంది. అయితే.. ఈ సమ్మె వార్నింగ్ ను డెలివరీ సంస్థలు ఎలా డీల్ చేస్తాయన్నది ప్రశ్నగా మారింది.

దీనికి ఆయా సంస్థలు సింపుల్ గా తేల్చేశాయి. మిగిలిన రోజుల సంగతిని పక్కన పెడితే.. తమ వ్యాపారాలకు ఎంతో కీలకమైన డిసెంబరు 31 రాత్రి.. అది కూడా సాయంత్రం ఆరు గంటల నుంచి అర్థరాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిగ్ వర్కర్లు చేసే డెలివరీ ఒక్కొక్క దానికి రూ.120 నుంచి రూ.150 చొప్పున చెల్లిస్తామని జొమాటో తెలిపింది. ఇదే రీతిలో మిగిలిన సంస్థలు తమదైన శైలిలో గిగ్ వర్కర్లకు ఒక్కరోజు తాయిలాలు ప్రకటించాయి,దీంతో.. తమ సమ్మెతో ఈ కామర్స్ సంస్థకు షాకిస్తామని భావించిన వారికి.. ఉల్టా సంస్థలే గిగ్ వర్కర్లకు టిప్ లాంటి మొత్తంతో రివర్సు షాకిచ్చాయని చెప్పాలి. డిసెంబరు 31 రాత్రి పెంచిన మొత్తంతో ఒక్కో గిగ్ వర్కర్ రూ.3 వేలు సంపాదించేలా ఈ కామర్స్ సంస్థలు ప్లాన్ చేశాయి. దీంతో స్విగ్గీ.. జొమాటో తో పాటు పలు సంస్థల డెలివరీ బాయిస్ ఎలాంటి ఆటంకం కలగకుండా.. భారీగా ఇస్తామన్న టిప్ కోసం ఒళ్లు వంచి మరీ పని చేశారు. సమ్మె వార్నింగ్ ను పక్కన పెట్టేశారు. అందుకే.. యాపారస్తుడి తెలివే తెలివి.

# ‘35’ పరీక్షల్లో పాస్.. ఈ టెస్టులో మాత్రం ఫెయిల్.. జర జాగ్రత్త



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా పరీక్షల్లో కాస్త బ్యాడ్ స్టూడెంట్ ఎవరైనా ‘35’ మార్కులు వస్తే చాలురా భగవంతుడా అని ప్రార్థిస్తుంటారు. ఈ మార్కులు వస్తే చాలు పరీక్ష గండం నుంచి తప్పించుకున్నట్లే. కానీ.. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో మాత్రం సీన్ అందుకు భిన్నం. ఈ పరీక్షలో ‘35’ మార్కులు (బీఏసీ) అస్సలే రావొద్దు. పోలీసులు నిర్వహించే పరీక్షలో మాత్రం ఈ స్కోర్ వస్తే మాత్రం కేసులు. ఫైన్లు.. కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.తరచూ మందుబాబులు చేసే తప్పుల్లో ఒకటి తాగేసి వాహనదారులు తరచూ చేసే తప్పులు డ్రైవింగ్ చేయటం. వీరు చేసే తప్పునకు వీరు మాత్రమే కాదు.. అమాయకులు సైతం బలి అవుతుంటారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు కారణమైన డ్రంకెన్ డ్రైవ్ ను అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు తరచూ ఈ పరీక్షలు చేయటం తెలిసిందే. ఈ అంశంపై ఎన్ని చర్యలు చేపట్టినా.. తాగి వాహనాలు నడిపే వాహనదారుల సంఖ్య పెరుగుతోంది. దీనికి సంబంధించిన కేసుల నమోదు కూడా ఏడాదికేడాది పెరుగుతూనే వస్తోంది.2025 డిసెంబరు రెండో వారం వరకు హైదరాబాద్ మహానగరం పరిధిలోని మూడు పోలీస్ కమిషనరేట్ లో మొత్తం 13 వేల డ్రైవింగ్ లైసెన్సుల్ని రద్దు చేశారు. ఒక్క రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే 5821 మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇలాంటి వేళ.. ఈ తీరుకు చెక్ పెట్టే చర్యలు ముమ్మరం చేస్తున్నారు.హైదరాబాద్ కమిషనరేట్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నుంచి సజ్జన్నార్.. డ్రంకెన్ డ్రైవ్ అంశంపై వాహనదారులకు మరింత అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా పరీక్ష నిర్వహించినప్పుడు 35 అస్సలు రావొద్దని హెచ్చరిస్తున్నారు. ‘35’ టచ్ అయితే ఔట్ అయినట్లేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సీపీ స్పష్టం చేస్తున్నారు. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికిందేకు పెద్ద ఎత్తున డిసెంబరు 31న రాత్రి వేళ పూటుగా తాగేసే తీరు చాలామందిలో కనిపిస్తుంది.ఇలాంటి వారికి సజ్జన్నార్ మార్కు వార్నింగ్ బాగానే పని చేసినట్లుగా చెబుతున్నారు. తాగి వాహనాల్ని నడిపే వారికి హెచ్చరికలు జారీ చేస్తూ.. ‘విద్యార్థి పరీక్షలో తప్పితే ఏడాది మాత్రమే పోతుంది.. అదే రోడ్డు మీద తేడా జరిగితే లైఫ్ ఆగం అవుతుంది. ఈ విషయాన్ని మర్చిపోవద్దు’ అని స్పష్టం చేస్తున్నారు. మందుబాబులకు ఒక్కసారి దిగేలా సజ్జన్నార్ తాజా మాటలు ఉన్నాయని చెప్పాలి. తాగి వాహనాలు నడిపే వారికి చేస్తున్న తాజా హెచ్చరిక అందరిని ఆకర్షిస్తోందని చెప్పక తప్పదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# న్యూ ఇయర్ పార్టీలో భారీ పేలుడు.. 40 మంది మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త సంవత్సర వేడుకలు విషాదం నింపాయి. పాత సంవత్సరాన్ని సాగనంపుతూ.. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ చేసుకునే పండుగ లో ఘోర ప్రమాదం చోటుచేసుకొని 40 మందికి పైగా మృతి చెందారు. న్యూ ఇయర్ వేళ స్విట్జర్లాండ్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. ప్రపంచవ్యాప్తంగా కొత్త ఏడాది వేడుకల ఉత్సాహం కొనసాగుతుండగా.. స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మాంటానాలో జరిగిన భారీ పేలుడు.. అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో సుమారు 40 మంది మరణించగా.. మరో 100 మందికి పైగా గాయపడ్డారు.కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ వేలాది మంది పర్యాటకులు విలాసవంతమైన ఆల్ఫైన్ స్కీ రిసార్ట్‌లకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే క్రాన్స్ మాంటానాలోని 'లే కాన్‌స్టెల్లేషన్' అనే బార్‌లో గురువారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది

**క్షణాల్లో వ్యాపించిన మంటలు..**

ప్రమాదం జరిగిన సమయంలో బార్ లో 100 మందికి పైగా పర్యాటకులు వేడుకల్లో మునిగిపోయి ఉన్నారు. పేలుడు సంభవించిన నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనం మొత్తం వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న వారు బయటకు రావడానికి దారి లేక మంటల్లో చిక్కుకుపోయారు. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. ఇది అంతర్జాతీయంగా పేరున్న స్కీ రిసార్ట్. ఇక్కడ ఎప్పుడూ పర్యాటకులు అధికంగా ఉంటారు. దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉంది అని పోలీసులు తెలిపారు.

**సహాయక చర్యలు.. భద్రత**

ప్రమాదం జరిగిన వెంటనే స్విస్ పోలీసులు.. అగ్నిమాపక దళం, పలు హెలికాప్టర్లు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా క్రాన్స్ మాంటానా ప్రాంతాన్ని 'నో ఫ్లై జోన్'గా ప్రకటించారు. బాధితుల కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకోవడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక హాట్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కారణం ఏమిటి?**

ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే న్యూ ఇయర్ కాన్సర్ట్ జరుగుతున్న సమయంలో వాడిన పైరోటెక్నిక్స్ లాంటి బాణసంచా/నిప్పురవ్వలు కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని స్థానిక మీడియా అనుమానిస్తోంది. పోలీసులు ఈ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పర్యాటక ప్రాంతంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది.

# కొత్త ఏడాది జోష్.. రూ.6 కోట్ల బిర్యానీ హాంఫట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త ఏడాది వేడుకలంటే కేకులు.. స్వీట్లు మాత్రమే కాదు.. ఇప్పుడు 'బిర్యానీ' విందు తప్పనిసరి అయిపోయింది. 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా ప్రజలు భారీ ఎత్తున విందు వినోదాల్లో మునిగితేలారు. బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా సాగిన ఈ సంబరాల్లో రికార్డు స్థాయిలో బిర్యానీలు కడుపులోకి వెళ్లడం విశేషం.

**జిల్లావ్యాప్తంగా ఆహార సంబరాలు**

బుధవారం సాయంత్రం 7 గంటల నుంచే జిల్లాలోని ప్రధాన కూడళ్లు, హోటళు ,, రెస్టారెంట్లు కిటకిటలాడాయి. యువత, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు సమూహాలుగా చేరి కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రధానంగా హోటళ్ల వద్ద బిర్యానీ కోసం జనం బారులు తీరారు. ఆర్డర్ల తాకిడి తట్టుకోలేక చాలా రెస్టారెంట్లు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నాయి. జిల్లా జనాభా సుమారు 12.75 లక్షలు కాగా.. గణాంకాల ప్రకారం అందులో ప్రతి ఇద్దరిలో ఒకరు బిర్యానీని ఆస్వాదించినట్లు తెలుస్తోంది. సుమారు 6 లక్షల మంది ఆర్డర్ చేస్తే.. ప్లేట్ బిర్యానీ రూ.100 గా లెక్కించినా.. రూ. 6 కోట్లు బిర్యానీలకు మాత్రమే.. కేకులు, కూల్ డ్రింక్స్, ఇతర స్నాక్స్‌ను కూడా కలిపితే ఈ ఖర్చు మరో రెండు మూడు కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా.హోటళ్లు, రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లు, నైట్ కిచెన్లు ఏర్పాటు చేయడంతో అమ్మకాలు ఊపందుకున్నాయి. చాలా చోట్ల ముందస్తు ఆర్డర్లు తీసుకోవడంతో అర్ధరాత్రి వరకు సరఫరా కొనసాగింది. ఫుడ్ డెలివరీ సేవలు కూడా రికార్డు స్థాయిలో బుకింగ్స్ నమోదు చేసినట్లు సమాచారం.

**రికార్డు స్థాయిలో ఆన్‌లైన్ ఆర్డర్లు**

హోటళ్లకే కాకుండా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్‌కు కూడా ఆర్డర్ల తాకిడి పెరిగింది. అర్ధరాత్రి 12 గంటల వరకు డెలివరీ బాయ్స్ వీధుల్లో బిజీగా కనిపించారు. నైట్ కిచెన్లు, స్పెషల్ ఆఫర్లు ఉండటంతో అమ్మకాలు మరింత ఊపందుకున్నాయి.

మొత్తానికి ఆనందం.. రుచి మేళవింపుతో కొత్త ఏడాది వేడుకలు జిల్లాలో భారీ ఆర్థిక చలనాన్ని తీసుకువచ్చాయి.

# ఆకలి కేకల నుంచి అపర కుబేరుడి వరకు: రేణుక ఆరాధ్య సక్సెస్ స్టోరీ..





**హైదరాబాద్ పెన్ పవర్:**జీవితం అందరికీ గోల్డెన్ స్పూన్‌తో మొదలవ్వదు. కొందరికి ఖాళీ గిన్నెతో మొదలవుతుంది. కానీ ఎక్కడ మొదలుపెట్టామన్నది కాదు.. ఎంత ధైర్యంతో ముందుకు సాగామన్నదే ముఖ్యం అని నిరూపించారు వ్యాపారవేత్త రేణుక ఆరాధ్య. ఒకప్పుడు తిండి కోసం అడుక్కుని, శవాలను మోసిన చేతులతోనే నేడు వందల మందికి ఉపాధినిస్తూ రూ.40 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీని విజయవంతంగా నడుపుతున్నారు. ఆకలి కేకల నుంచి పుట్టిన ఆయన సక్సెస్ స్టోరీ ప్రయాణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

కర్ణాటక బెంగళూరు సమీపంలోని ఒక చిన్న గ్రామంలో రేణుక జన్మించారు. ఆయన తండ్రి ఆలయ పూజారి. కుటుంబం గడవడానికి ఆయన తండ్రితో కలిసి గ్రామంలో భిక్షాటన చేసేవారు. చదువుకోవడానికి కూడా స్తోమత లేక, ఇళ్లు క్లీన్ చేయటం, ఊడ్చడం వంటి పనులు చేస్తూ.. అలాగే టీచర్లు కట్టిన ఫీజుతో 6వ తరగతి పూర్తి చేశారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన తర్వాత.. తండ్రి మరణంతో కుటుంబ భారం మొత్తం భుజాన పడింది.

తండ్రి మరణం తర్వాత బ్రతుకు తెరువు కోసం రేణుక చేయని పని లేదు. సెక్యూరిటీ గార్డుగా, ఫ్యాక్టరీలో స్వీపర్‌గా, ఐస్ ప్లాంట్ కార్మికుడిగా ఇలా చాలా పనులు చేశారు. చివరకు కొబ్బరి చెట్లు ఎక్కి కాయలు కోసినందుకు ఒక్కో చెట్టుకు 15 రూపాయలు సంపాదించేవారు. డ్రైవర్ కావాలనే కోరికతో పెళ్లి ఉంగరాన్ని తాకట్టు పెట్టి లైసెన్స్ తీసుకున్నారు. కానీ డ్రైవింగ్ సరిగ్గా రాక మొదటి రోజే కారును గుద్దేయడంతో ఉద్యోగం పోయింది. అయినా వెనకడుగు వేయకుండా రాత్రిపూట రహస్యంగా ప్రాక్టీస్ చేస్తూ డ్రైవింగ్‌లో పట్టు సాధించారు.

డ్రైవర్‌గా ఉన్నప్పుడు దాదాపు 300 శవాలను తరలించారు. ఆ అనుభవం ఆయనకు జీవితం అంటే ఏమిటో నేర్పింది. టూరిస్టులను తీసుకెళ్లేటప్పుడు వారిచ్చే టిప్పులను జాగ్రత్తగా దాచి, భార్య పొదుపు చేసిన డబ్బుతో 2006లో 'ప్రవాసి క్యాబ్స్' అనే చిన్న టాక్సీ బిజినెస్‌ను ప్రారంభించారు. తన వద్ద ఉన్న కార్లను అమ్మి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు ఆ సంస్థ వద్ద 1000కి పైగా వాహనాలు ఉన్నాయి. అమెజాన్, వాల్‌మార్ట్ వంటి దిగ్గజ సంస్థలే ఆయన క్లయింట్లు.పర్యాటకుల కోసం ఎదురుచూసే సమయంలో పేపర్ చదువుతూ ఇంగ్లీష్ నేర్చుకున్నారు. లాభం కంటే టర్నోవర్ మీద, నాణ్యమైన సర్వీస్ మీద దృష్టి పెట్టారు. గతం మీ భవిష్యత్తును నిర్ణయించదు.. కష్టపడే తత్వం, నిజాయితీ ఉంటే ఆకాశమే హద్దు అని రేణుక ఆరాధ్య నిరూపించారు. నేడు ఆయన సక్సెస్ స్టోరీ కోట్లాది మంది యువతకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది. కష్టాలు వచ్చినప్పుడు వాటిని దాటడం కోసం కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లటానికి గుండె ధైర్యం ఈ సమాజంలో ఎంత ముఖ్యమో ఆయన ప్రయాణం నేర్పిస్తుంది.

# 2026లో వెండిపై ఇన్వెస్ట్ చేయాలా లేక బంగారానికి షిఫ్ట్ అవ్వటం బెటరా..? నిపుణుల మాట ఇదే..

**2025 నుంచి వస్తూ వస్తూ ఇన్వెస్టర్లు చాలా విషయాలపై అవగాహనతో పాటు పెట్టుబడులపై కొన్ని అనుమానాలనూ తమతో పాటు వెంట తెచ్చుకున్నారు. వీటిలో ప్రధానమైనది బంగారం, వెండిలో దేనిలో ఇన్వెస్ట్ చేయటం బెటర్. దేనికి కొత్త ఏడాదిలో బూమ్ ఉంటుంది అన్నదే. దీనిపై చాలా మంది కొత్త ఇన్వెస్టర్లు కూడా అయోమయంతో మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ క్రమంలో దేని ఫ్యూచర్ ఏంటనే వివరాలు తెలుసుకుందాం...**




**హైదరాబాద్ పెన్ పవర్:** 2026లో ఇన్వెస్ట్మెంట్ పరిస్థితిపై 'మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్' ఆసక్తికరమైన అంచనాలను విడుదల చేసింది. గత ఏడాది వెండి ధరలు చారిత్రాత్మక స్థాయిలో పెరిగిన తర్వాత.. ఇప్పుడు బంగారం ధరలతో పోలిస్తే వెండి కాస్త ఖరీదుగా మారిందని పేర్కొంది. సాధారణంగా బంగారం, వెండి ధరల మధ్య సమతుల్యతను 'గోల్డ్-సిల్వర్ రేషియో'తో కొలుస్తారు. 1998 నుండి దీని సగటు 67.90గా ఉండగా.. ప్రస్తుతం అది 59.42కి పడిపోయింది. అంటే బంగారం ధరతో పోలిస్తే వెండి ధరలు అనూహ్యంగా పెరిగాయని ఇది చెబుతోంది. 2020లో ఈ రేషియో 120 వరకు వెళ్లగా.. 2025 మొదటి భాగంలో కూడా 100 పైనే ఉంది. దీన్ని బట్టి వెండి విలువ ప్రస్తుతం గరిష్ట స్థాయిల్లో ఉందని తెలుస్తోంది.

**2026లో వెండిపై బెట్ పెట్టొచ్చా..?**

వెండిలో భారీ ర్యాలీ తర్వాత ఇప్పుడు ఇన్వెస్టర్ల నుంచి ప్రాఫిట్ బుక్కింగ్ జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోల్డ్ రేట్లు తగ్గితే సెంట్రల్ బ్యాంకులు కొనుగోలు చేసి మద్దతు ఇస్తాయి.. కానీ వెండికి అటువంటి రక్షణ తక్కువగా ఉన్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వెండిలో ధరలు తగ్గే ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. అందువల్ల కొత్తగా ఇన్వెస్ట్ చేసేవారు హై ఓలటాలిటీని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, దీర్ఘకాలిక లక్ష్యంతోనే వెండిలో ఇన్వెస్ట్ చేయటం బెటర్ అని వారు సూచిస్తున్నారు.

**మరి బంగారం పరిస్థితి ఏంటి..?**

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికాలో ద్రవ్యోల్బణం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలు 2026లో బంగారానికి సానుకూలంగా మారనున్నాయి. సురక్షితమైన పెట్టుబడిగా బంగారం తన ప్రాభవాన్ని కొనసాగిస్తుందని మిరే అసెట్ పేర్కొంది.

**వెండి రేట్ల ర్యాలీకి కారణాలు..**

2025లో వెండి ధరలు పెరగడానికి ముఖ్యంగా పారిశ్రామిక డిమాండ్, సరఫరా లోటు కారణాలుగా ఉన్నాయి. కామెక్స్ గోదాముల్లో వెండి నిల్వలు 2020తో పోలిస్తే 70% తగ్గాయి. పైగా 2026 జనవరి నుండి చైనా కఠినమైన ఎగుమతి నిబంధనలను తీసుకురావడం ప్రపంచవ్యాప్తంగా సరఫరాపై ఒత్తిడి మరింతగా పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పెట్టుబడిదారులు గోల్డ్, సిల్వర్ రెండింటిలోనూ సమానంగా ఇన్వెస్ట్ చేయటం బెస్ట్ ఆప్షన్. కేవలం ఒక్కదానికే ఎక్కువగా పరిమితం కావటం రిస్క్ పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ వెండి ధరలు మరింతగా పెరిగితే.. ఇన్వెస్టర్లు క్రమంగా బంగారంలోకి పెట్టుబడులను మార్చుకోవడం ద్వారా రిస్క్ తగ్గించుకోవచ్చు.

# కాలానికి కామా లేదు...ప్రేమా లేదు !

**హైదరాబాద్ పెన్ పవర్:** కాలం అనంతరం. అనిర్వచనీయం. రూపం లేనిది పరుగు తప్ప మరొకటిది తెలియనిది. ఆ కాల ప్రవాహంలో మాన జీవితం అతి చిన్న అల కూడా కాదు, కాలానికి ముందూ వెనకా చూస్తే అంతూ పొంతూ లేదు. అలాంటి కాలాన్ని కొలిచే పని చేసినా గుడికి వెళ్ళి కొలవాలని చూసినా అంతకంటే మూర్ఖత్వం లేదు. కాలం ఎవరి కోసం ఆగదు, తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఆదీ అంతం లేని కాల గమనంలో మనిషి చాలా అల్ప జీవి అని చెప్పాలి. అలాంటి మనిషి తన ఆలోచనలతో కాలానికి రూపం వెతుక్కునే ప్రయత్నం చేస్తున్నాడు. కాలాన్ని కట్టిపడేయాలని ఆరాటపడుతున్నాడు. క్యాలెండర్ గా మార్చి ఏర్చి కూర్చి గోడకు తగిలించి తన చుట్టూ తిప్పుకోవాలని చూస్తున్నాడు. కానీ అది జరిగే పనేనా అంటే జవాబు అందరికీ తెలిసిందే.



**కాలాన్ని నమ్ముకుంటూ :**

ముందే చెప్పినట్లుగా కాలాన్ని నమ్ముకుంటూ సాగే మనిషి ఎపుడూ ఎక్కడా బాగుపడినట్లుగా చరిత్రలో లేదు. అసలు కాలాన్ని నమ్ముకోమని ఎవరు చెప్పారో కానీ మనిషి ఆ వైపే చూస్తూ బతకడం అలవాటు చేసుకున్నాడు. కాలం కలిసి రావడం లేదని తన నిస్సహాయతకు చేతకాని తనానికి పేర్లు పెట్టుకుని నెట్టుకుని రావాలని కూడా చూస్తున్నాడు. కాలం ఊసు అసలు ఎందుకు, నీ పని నీవు చేయి ఫలితం అదే వస్తుంది. నీ జీవితం ఎంతకాలం అంతవరకూ నీవు ఈ జీవితంలో ఏదో ఒకటి సాధించాలని భావించడమే ఉత్తమమైన లక్షణం. అలా కాకుండా కాలమే తనను ఏదో చేస్తుందని నమ్మిన వాడు మాత్రం ఆ కాల ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నట్లే లెక్క.

**అన్నింటికీ అతీతం :**

మంచి కాలం చెడ్డ కాలం అనేది అసలు ఉండదు, కాలం ఎపుడూ కాలమే. దానికి ఒకరి మీద అపేక్ష కానీ మరొకరి మీద వివక్ష కానీ ఉండదు, ఇక్కడ మరో విషయం కూడా చెప్పుకోవాలి. మనిషి ఎలా ఉండాలి అంటే అచ్చం కాలం లాగా అని. ఎందుకంటే దానికి ఏ పట్టింపు లేదు, విరామం లేదు, విసుగు లేదు, తన పని తాను చేసుకుంటూ పోతుంది. పైగా వెనక చూపే లేదు, ఎపుడూ ముందుకే చూస్తూ వడివడిగా సాగిపోతుంది. అలాంటి కాలానికి రంగు రుచి వాసన ఉంటాయనుకుని మనిషి పొరబడుతున్నాడు, భ్రమపడుతున్నాడు. అవన్నీ నిజాలు అనుకుని తనను తాను మరచిపోతున్నాడు.

**లక్ష్యం పెట్టుకోవాలి :**

కొత్త క్యాలెండర్ బాగుంటుంది. రంగులు అదిరిపోతాయి. మంచి ఫోటోలు ఉంటే ఇంకా బాగా ఉంటుంది. దానిని తెచ్చి ఇంట్లో పెట్టుకుంటే ఫలితం ఏముంది. అందులో రోజులు అలా గడిచిపోతూనే ఉంటాయి. ఇక న్యూ ఇయర్ అని ఎన్నో మోసుకొస్తుందని తనను అందలాలు ఎక్కిస్తుందని ఆశలు పడడం కంటే అమాయకత్వం మరోటి ఉండదు. ఎందుకంటే కాలం నీతోనే లేదు, నీకోసమే రాలేదు, నీ ఒక్కరిని ఉద్ధరించడానికే లేదు. ఈ విషయాన్ని తెలుసుకుని తాను చేయాల్సింది ఏంటో గ్రహించాలి. అపుడు కొత్త పాత రోత ఏవీ ఉండవు. అంతా టార్గెట్ మీదనే ఉంటుంది.

**విజయాలు అపుడే :**

సక్సెస్ ఎవరికి అయినా ఊరకే రాదు, దాని కోసం ఎంతో పరిశ్రమించాలి. పట్టుదల పట్టాలి. గట్టి సంకల్పం ఉండాలి. ఒక తపస్సులా పూర్తి ఏకాగ్రతతో పనిచేయాలి. అపుడే ఘన విజయం దక్కుతుంది. కసి కృషి కలిస్తేనే జయం లభిస్తుంది అన్నది పెద్దల మాట. అందువల్ల కాలానికి గేలం వేయాలనుకుని అతి తెలివి చూపిస్తే అక్కడే ఆగిపోతావు. టైమ్ తో గేమ్ ఆడాలనుకుంటే ఎక్కడికీ కదలకుండా ఉండిపోతావు. సో నీవేంటో తెలుసుకో. నీ శక్తిని పూర్తిగా వినియోగిస్తూ నీవు అనుకున్న రంగంలో విజయాలు నమోదు చేసుకో. అపుడు అనంత కాలంలో నీవు అనే అల కూడా ఎంతో కొంత ఉనికిలో ఉంటావు.

## రోజుకి రెండే కదా అని కాల్చేస్తున్నారా !



**హైదరాబాద్ పెన్ పవర్:** మానవాళిని నాశనం చేసే చెడు వ్యసనాల్లో ఒకటి ధూమపానం. చాలామంది ధూమపానం చేసేవాళ్లు 'రోజుకి ఒకటి రెండు సిగరెట్లు మాత్రమే తాగుతున్నా.. ఏం అవుతుంది?' అనే భ్రమలో ఉంటారు. మానవాళిని నాశనం చేసే చెడు వ్యసనాల్లో ఒకటి ధూమపానం. చాలామంది ధూమపానం చేసేవాళ్లు 'రోజుకి ఒకటి రెండు సిగరెట్లు మాత్రమే తాగుతున్నా.. ఏం అవుతుంది?' అనే భ్రమలో ఉంటారు. తాజా అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం ప్రకారం రోజుకి కేవలం 2 నుంచి 5 సిగరెట్లు కాల్చినా గుండె జబ్బుల రిస్క్ 100కు పైగా పెరుగుతుందని, ఏ కారణం వల్ల అయినా మరణించే ప్రమాదం 60% ఎక్కువ అవుతుందని నిరూపించింది. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే.. ధూమపానం మానేసినా, ఎప్పుడూ పొగ తాగని వ్యక్తి ఆరోగ్య స్థాయికి చేరుకోవడానికి 30–40 సంవత్సరాలు పట్టవచ్చని చెబుతోంది. రోజుకి 11–15 సిగరెట్లు తాగేవాళ్లలో గుండె జబ్బుల రిస్క్ దాదాపు 184 శాతం, మరణ ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. ధూమపానం మానేస్తే మొదటి 20 ఏళ్లలోనే రిస్క్ గణనీయంగా తగ్గుతుంది కానీ పూర్తి రికవరీకి దశాబ్దాలు పడుతుంది. పొగతాగడం గుండెను ఎలా నాశనం చేస్తుందంటే.. నికోటిన్ రక్తాన్ని జిగురుగా మారుస్తుంది, గడ్డలు త్వరగా ఏర్పడేలా చేస్తుంది, ధమనుల్లో బ్లాక్‌లు రావడానికి దారి తీస్తుంది. రక్తనాళాల లోపలి పొరను దెబ్బతీసి ఇన్‌ఫ్లమేషన్ పెంచుతుంది, చిన్న ప్లాక్‌లు కూడా తేలికగా విడిపోయి హార్ట్ అటాక్‌కి కారణమవుతాయి. పొగ తాగడం వల్ల అడ్రినలిన్ హార్మోన్ రిలీజ్ అయ్యి గుండె వేగంగా కొట్టుకునేలా, రక్తపోటు పెరిగేలా చేస్తుంది. కార్బన్ మోనాక్సైడ్ రక్తంలో ఆక్సిజన్ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది కాబట్టి గుండెకు రెట్టింపు కష్టం పడాల్సి వస్తుంది.గుండెకు సంబంధించి జీరో సిగరెట్లు మాత్రమే సేఫ్. ఒక్కటైనా తాగితే క్యుములేటివ్ డ్యామేజ్ పెరుగుతూనే ఉంటుంది. దశలవారీగా తగ్గించడం పనిచేయదు.. పూర్తిగా మానేయడమే ఏకైక మార్గం. ప్రతి సిగరెట్ మీ గుండెపై శాశ్వతమైన మచ్చ వేస్తుంది. తక్కువ పొగ అనే ఆప్షన్ లేదు, పూర్తిగా మానేయడం మాత్రమే పరిష్కారం. ఈ రోజు మీ చేతిలోని సిగరెట్‌ను ఆపేస్తే.. మీ గుండె మీకు జీవితాంతం కృతజ్ఞతలు చెబుతుంది. మీరు ఆరోగ్యవంతంగా జీవించేందుకు తక్షణమే ధూమపానాన్ని మానేయండి!


## బాత్రూమ్‌లో టూత్‌బ్రష్ పెడుతున్నారా..



**హైదరాబాద్ పెన్ పవర్:** మన టూత్‌బ్రష్‌ను టాయిలెట్‌కు దగ్గరగా ఉంచడం ఆరోగ్యానికి ప్రమాదం. టాయిలెట్ ఫ్లష్ చేసినప్పుడు వెలువడే టాయిలెట్ ప్లూమ్ క్రిములను టూత్‌బ్రష్‌పై చేర్చుతుంది. ఇది నోటిలోకి వెళ్లి వ్యాధులకు దారితీస్తుంది. టాయిలెట్ మూత మూయడం, బ్రష్‌ను దూరంగా, ఎత్తైన ప్రదేశంలో ఆరబెట్టడం ద్వారా ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. మనందరం ప్రతిరోజూ పళ్ల శుభ్రత కోసం ఉపయోగించే టూత్‌బ్రష్‌ను ఎక్కడ పెడుతున్నాం అనే దానిపై ఇకపై తప్పక దృష్టి పెట్టాలి. చాలా మంది టూత్‌బ్రష్‌ను టాయిలెట్‌కు దగ్గరగా ఉంచుతారు. కానీ ఈ అలవాటు చాలా ప్రమాదకరమని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. టాయిలెట్‌ను ఫ్లష్ చేసినప్పుడు, కంటికి కనిపించని చిన్న నీటి తుంపరలు గాలిలోకి లేస్తాయి. దీనినే టాయిలెట్ ప్లూమ్ అంటారు. టాయిలెట్‌ను ఫ్లష్ చేసిన ప్రతిసారీ, అందులోని క్రిములు ఉన్న నీటి బిందువులు గాలిలోకి పైకి లేచి చుట్టూ ఉన్న వస్తువులపై, ముఖ్యంగా మీ టూత్‌బ్రష్ ముళ్లపై పడతాయి. ఈ క్రిములు మెల్లగా టూత్‌బ్రష్‌పై చేరి మీరు బ్రష్ చేసినప్పుడు నోటిలోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. దీనివల్ల ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా త్వరగా జబ్బు పడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జర్నల్ ఆఫ్ హాస్పిటల్ ఇన్ఫెక్షన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. ఫ్లషింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే ఏరోసోల్‌లు ఎంటరిటిక్ బ్యాక్టీరియాను మోసుకెళ్లగలవు. టూత్‌బ్రష్ ఈ బ్యాక్టీరియాతో ఎక్కువ కలుషితం కాకపోయినా ఈ తక్కువ–స్థాయి ఎక్స్‌పోజర్ పదే పదే దాని ముళ్ళపై సూక్ష్మజీవుల భారాన్ని పెంచుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాలక్రమేణా ఈ విధంగా పేరుకుపోయే బ్యాక్టీరియా నోటి శుభ్రతను ప్రభావితం చేయడంతో పాటు కోలిఫాం బ్యాక్టీరియాకు గురికావడాన్ని పెంచుతుంది. ముఖ్యంగా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులు ఈ ప్రమాదంలో ఎక్కువగా ఉంటారు. అమెరికాలోని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కూడా ఈ ఆందోళనలను పరిగణలోకి తీసుకుని కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలను ఇచ్చింది: టాయిలెట్ మూత మూయండి: టాయిలెట్‌ను ఫ్లష్ చేసే ముందు తప్పకుండా మూత మూసివేయండి. ఇది క్రిములు గాలిలోకి రాకుండా ఆపుతుంది.

దూరం పాటించండి: టూత్‌బ్రష్‌ను టాయిలెట్‌కు వీలైనంత దూరంగా, ఎత్తైన ప్రదేశంలో ఉంచండి.ఆరబెట్టండి: బ్రష్‌ను నిటారుగా ఉంచండి. దానివల్ల అది త్వరగా ఆరిపోతుంది. తడిగా ఉంటే క్రిములు ఎక్కువ కాలం బతుకుతాయి. కొంతమంది టూత్‌బ్రష్‌ను శుభ్రం చేయడానికి శానిటైజర్‌లు లేదా 3శాతం హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణంలో నానబెట్టడం వంటి పద్ధతులను సూచిస్తున్నారు. అయితే టాయిలెట్‌కు దూరంగా ఉంచడం, శుభ్రంగా ఆరబెట్టడం అనేది అత్యంత ముఖ్యమైన రక్షణ అని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ చిన్న మార్పులు చేయడం ద్వారా మీరు మీ టూత్‌బ్రష్‌ను శుభ్రంగా ఉంచుకోవచ్చు.

## మీరు పెంచుకొనే కుక్కలో ఆ లక్షణాలు కనిపిస్తే?



**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి జీవనశైలి కారణంగా చాలా మంది డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. మీ ఇంట్లో పెంపుడు జంతువు ఉంటే అది మీ మానసిక ఆరోగ్యాన్ని కాకుండా మీ పెంపుడు జంతువు మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని మీకు తెలుసా? నేటి జీవనశైలి కారణంగా చాలా మంది డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. మీ ఇంట్లో పెంపుడు జంతువు ఉంటే అది మీ మానసిక ఆరోగ్యాన్ని కాకుండా మీ పెంపుడు జంతువు మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని మీకు తెలుసా? కుక్కల లాలాజలం, చర్యల ద్వారా కూడా అవి దూకుడుగా ఉన్నాయని కొన్ని సంకేతాలు ఇస్తాయి. కుక్కలు చాలా ఒత్తిడికి గురైతే అవి దూకుడుగా ప్రవర్తిస్తాయి. ఒక కుక్క తోకను పైకి లేపి చెవులు గుచ్చుకుంటూ ఉంటే.. అది కోపంగా ఉందని అర్థం చేసుకోవాలి. అయితే ఇవి కేవలం బహిరంగంగా కనిపించే అంచనాలు మాత్రమే. కాబట్టి మీ ఇంట్లో కుక్కను దగ్గరికి తీసుకునే ముందు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ పాండే అంటున్నారు. ఈ అధ్యయనాన్ని నిర్వహించడానికి శాస్త్రవేత్తలు 18 జతల కుక్కలను, వాటి యజమానులను ఎంచుకున్నారు. పెంపుడు జంతువులు వాటి యజమానులను విడిగా ఉంచారు. అక్కడ వాటికి ఆట పరికరాలు అందించి, బహిరంగ ప్రదేశంలో వదిలిపెట్టారు. తద్వారా అవి ఒత్తిడి లేకుండా ఉంటాయి. కానీ పరిశోధకులు కుక్క యజమానిని మానవ ఒత్తిడికి గురి చేశారు. నిత్యం తమ చుట్టూ తిరిగే పెంపుడు కుక్కలు ఉన్నట్లుండి ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాయో తెలియక యజమానులు ఆశ్చర్యపోతుంటారు. పెట్ డాగ్స్ ఇలా దూకుడుగా మారే ముందు మనకు కొన్ని సంకేతాలను ఇస్తుంది. ఆ సంకేతాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మీ పెంపుడు జంతువు రోజులో ఎంత నీరు తీసుకుంటుందో ట్రాక్ చేయాలి. అది పదేపదే నీరు అడుగుతున్నట్లు మీరు గమనిస్తే మధుమేహం లేదా మూత్రపిండాల సమస్య ఉందేమో టెస్ట్ చేయించాలి. అలాగే మీ పెంపుడు జంతువు తరచుగా మూత్రవిసర్జన చేస్తుందో లేదో గమనించాలి. ఆకలి తగ్గడం, కళ్లు మసకబారినట్లు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## బ్రెడ్ మసాలా.. స్నాక్‌కి బెస్ట్..ఎలా చెయ్యాలంటే.?



**హైదరాబాద్ పెన్ పవర్:** స్కూల్, కాలేజీ, ఉద్యోగాల నుంచి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత ఏదో ఒకటి తినాలని అనిపిస్తుంది. చిరు ఆకలి కూడా వేస్తూ ఉంటుంది. దీంతో చాలా మంది బయట తింటూ ఉంటారు. కానీ బయట ఆహారం తినడం అస్సలు మంచిది కాదు. ఒక్క పది నిమిషాలు సమయం కేటాయిస్తే ఇంట్లో హెల్దీగా ప్రిపేర్ చేసుకోవచ్చు. ఇలా తక్కువ సమయంలో, టేస్టీగా వచ్చే ఐటెమ్స్‌లో బ్రెడ్ మసాలా రెసిపీ కూడా ఒకటి. మరి ఈ బ్రెడ్ మసాలా ఎలా తయారు చేస్తారు? స్కూల్, కాలేజీ, ఉద్యోగాల నుంచి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత ఏదో ఒకటి తినాలని అనిపిస్తుంది. చిరు ఆకలి కూడా వేస్తూ ఉంటుంది. దీంతో చాలా మంది బయట తింటూ ఉంటారు. కానీ బయట ఆహారం తినడం అస్సలు మంచిది కాదు. ఒక్క పది నిమిషాలు సమయం కేటాయిస్తే ఇంట్లో హెల్దీగా ప్రిపేర్ చేసుకోవచ్చు. ఇలా తక్కువ సమయంలో, టేస్టీగా వచ్చే ఐటెమ్స్‌లో బ్రెడ్ మసాలా రెసిపీ కూడా ఒకటి. మరి ఈ బ్రెడ్ మసాలా ఎలా తయారు చేస్తారు? తక్కువ సమయంలో టేస్టీగా వచ్చే ఐటెమ్స్‌లో బ్రెడ్ మసాలా రెసిపీ కూడా ఒకటి. ఇది ఫాస్ట్ ఫుడ్ తిన్నట్లు కూడా అనిపిస్తుంది. ఈ రెసిపీ చాలా తక్కువ సమయంలోనే.. ఈజీగా అయిపోతుంది. తక్కువ పదార్థాలతోనే చేయవచ్చు. వేడి వేడిగా సర్వ్ చేసుకుని తింటే ఆహా అంటారు.

బ్రెడ్ మసాలాకు తయారీకి కావాల్సిన పదార్థాలు విషయానికి వస్తే బ్రెడ్, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, టమాటా, కారం, పసుపు, ఉప్పు, జీలకర్ర పొడి, కసూరి మేతి, గరం మసాలా, కొత్తిమీర తరుగు, నిమ్మరసం, ఆయిల్ లేదా బటర్.ముందుగా బ్రెడ్ తీసుకుని అంచులు కట్ చేయాలి. ఈ మసాలాకు బ్రెడ్ ముక్కలు కాస్త పెద్దగానే కట్ చేసుకోవాలి. వీటిని పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఒక ప్యాన్ తీసుకుని అందులో ఆయిల్ లేదా బటర్ వేసుకుని పెట్టుకోవాలి. బటర్ వేసుకుంటా చాలా రుచిగా ఉంటుంది. ఇప్పుడు ఉల్లి ముక్కలు, పచ్చి మిర్చి ముక్కలు వేసి వేయించాక.. ఆ తర్వాత అల్లం వెల్లులి ముద్ద వేసి వేయించాలి. ఆ నెక్స్ట్ టమాటాలు వేసి మెత్తగా అయ్యేంత వరకు ఉడికించుకోవాలి. కావాలి అంటే క్యారెట్, క్యాప్సికం ముక్కలు కూడా వేసుకోవచ్చు.

## ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పిండి ముద్దతో.. చపాతీ చేసి తింటున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** చపాతీ చాలా మంది తమ రోజు వారీ ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. పరాఠాలు, పూరీ, చపాతీలు తయారు చేయడానికి మహిళలు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో పిండిని కలుపుకోవల్సి ఉంటుంది. చాలా మంది ముందు రోజు రాత్రి పిండిని పిసికి కలుపుతారు. మిగిలిపోయిన పిండిని మరుసటి రోజు కోసం ఫ్రిజ్‌లో ఉంచుతారు. చపాతీ చాలా మంది తమ రోజు వారీ ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. పరాఠాలు, పూరీ, చపాతీలు తయారు చేయడానికి మహిళలు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో పిండిని కలుపుకోవల్సి ఉంటుంది. చాలా మంది ముందు రోజు రాత్రి పిండిని పిసికి కలుపుతారు. మిగిలిపోయిన పిండిని మరుసటి రోజు కోసం ఫ్రిజ్‌లో ఉంచుతారు. అయితే ఇలా చేయడం ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు అంటున్నారు. చపాతీకి తాజా పిండిని ఉపయోగించడమే ఉత్తమం. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసిన పిండి ఆరోగ్యానికి హానికరం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన పిండి 24 గంటల్లో నిరుపయోగంగా మారుతుంది.ఆ తర్వాత దానిని నివారించాలి. పిండిని చల్లని ఉష్ణోగ్రతల వద్ద ఉంచడం వల్ల కిణ్వ ప్రక్రియ ఆగదు. బదులుగా దానిని నెమ్మదింపజేస్తుంది. పిండిలోని ఈస్ట్, బ్యాక్టీరియా చల్లని ఉష్ణోగ్రతల వద్ద మరింత నెమ్మదిగా పనిచేస్తూనే ఉంటాయి. ఇది కాలక్రమేణా ఎక్కువ కార్బన్ డయాక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియ పిండి ఆకృతిని, రుచిని మాత్రమే కాకుండా దాని రసాయన స్వభావాన్ని కూడా మారుస్తుంది. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసిన పిండితో తయారు చేసిన చపాతీలను తినడం వల్ల పలు ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఉంటాయి. రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువసేపు కిణ్వ ప్రక్రియ చేయడం వల్ల పిండిలోని గ్లూటెన్ బలహీనపడుతుంది. ఇటువంటి పిండితో తయారు చేసిన చపాతీలు గట్టిగా ఉంటాయి. అవి జీర్ణం కావడం కష్టం. ఫలితంగా గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు పెరుగుతాయి. పిండిని ఎక్కువసేపు రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తే దానిలోని విటమిన్లు, ఖనిజాలు తగ్గుతాయి. ఈ పిండితో తయారు చేసిన చపాతీలు కడుపు నింపుతాయి. కానీ శరీరానికి అవసరమైనంత పోషకాహారం లభించదు. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసిన పిండి గది ఉష్ణోగ్రత వద్ద ఉండే పిండి కంటే స్టార్చ్‌ను త్వరగా చక్కెరగా మారుస్తుంది. ఇలాంటి చపాతీలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. ఈ ఆహారం మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి ప్రమాదకరం. కాబట్టి వీలైనప్పుడల్లా చపాతీలను తాజాగా చేసిన పిండితో తయారు చేసుకోవాలి. అయితే ఒకసారి కలిపిన పిండిని 24 గంటలకు మించి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయకూడదు. పిండిని ఎక్కువ కాలం నిల్వ చేయాలనుకుంటే కలిపిన పిండికి బదులుగా పొడి గోదుమ పిండిని నిల్వ చేయడం మంచిది.

## పర్ఫ్యూమ్.. ఇలా వాడితే తంటాలే!



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మందికి పెర్ఫ్యూమ్ వేసుకోనిదే అలంకరణ పూర్తి కాదు. మార్కెట్లో వివిధ బ్రాండ్లు ఉన్నా ఒక్కొక్కరు ఒక్కో బ్రాడ్ పెర్ఫ్యూమ్ ఇష్టపడుతుంటారు. పెర్ఫ్యూమ్ సువాసన ఆ వ్యక్తికి ప్రత్యేక గుర్తింపుగా మారుతుంది. అయితే చాలా మంది పెర్ఫ్యూమ్ వేసుకునేటప్పుడు తప్పులు చేస్తుంటారు. చాలా మందికి పెర్ఫ్యూమ్ వేసుకోనిదే అలంకరణ పూర్తి కాదు. మార్కెట్లో వివిధ బ్రాండ్లు ఉన్నా ఒక్కొక్కరు ఒక్కో బ్రాడ్ పెర్ఫ్యూమ్ ఇష్టపడుతుంటారు. పెర్ఫ్యూమ్ సువాసన ఆ వ్యక్తికి ప్రత్యేక గుర్తింపుగా మారుతుంది. అయితే చాలా మంది పెర్ఫ్యూమ్ వేసుకునేటప్పుడు తప్పులు చేస్తుంటారు. దీంతో లేనిపోని చిక్కులు కొనితెచ్చుకుంటూ ఉంటారు. చాలా మందికి పెర్ఫ్యూమ్ వేసుకునే అలవాటు ఉంటుంది. కానీ కొందరు మోతాదుకు మించి ఎక్కువగా పెర్ఫ్యూమ్ వేసుకుంటారు. మృదువైన, తేలికపాటి సువాసన చుట్టుపక్కల ఉండే వారిని మైమరిపిస్తుంది. కానీ నిర్దేశించిన దానికంటే ఎక్కువగా పెర్ఫ్యూమ్ వేసుకోవడం వల్ల చుట్టూ ఉండేవారికి తలనొప్పి వస్తుంది. కాబట్టి పల్స్ పాయింట్ల చొప్పున పెర్ఫ్యూమ్ వేసుకోవాలి. చాలా మంది బలమైన పరిమళ ద్రవ్యాలు వినియోగిస్తుంటారు. కొన్ని పెర్ఫ్యూమ్‌ల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. ఇలాంటి బలమైన పరిమళ ద్రవ్యాలను ఎక్కువగా వినియోగించకూడదు. బలమైన పరిమళ ద్రవ్యాలు మీ పక్కన ఉండే వారికి చికాకు పెట్టిస్తాయి. చాలా మంది బహిరంగ ప్రదేశాల్లోనూ పెర్ఫ్యూమ్ వినియోగిస్తుంటారు. కానీ దీన్ని నివారించాలి. ఎందుకంటే బహిరంగ ప్రదేశాల్లో పెర్ఫ్యూమ్ వేసుకోవడం వల్ల చుట్టూ ఉండే వారికి అసౌకర్యం కలుగుతుంది. కాబట్టి ఎక్కువ మందిలేని ప్రదేశానికి వెళ్లి పెర్ఫ్యూమ్ వేసుకోవడం మంచిది. చాలా మంది పెర్ఫ్యూమ్, డియోడరెంట్ కలిపి ఉపయోగిస్తుంటారు. చెమట వాసనను కప్పిపుచ్చడానికి పెర్ఫ్యూమ్ వాడకూడదు. మీకు ఎక్కువగా చెమట పడుతుంటే, ముందుగా డియోడరెంట్ రాసి, ఆపై తేలికపాటి పెర్ఫ్యూమ్ రాసుకోవడం మంచిది. ఇది పెర్ఫ్యూమ్ సువాసన ఎక్కువసేపు ఉండటానికి, శరీర దుర్వాసనను నివారించడానికి సహాయపడుతుంది.

## వీసా కష్టాలు: భారత్‌లో చిక్కుకున్న అమెజాన్ ఉద్యోగులకు ఊరట.. మార్చి వరకు ఇంటి నుండే పని




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా టెక్ దిగ్గజం అమెజాన్.. భారత్‌లో చిక్కుకుపోయిన తన ఉద్యోగుల కోసం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా వీసా రెన్యూవల్ కోసం వచ్చి ఆలస్యం కారణంగా స్వదేశంలో ఆగిపోయిన ఉద్యోగులు.. మార్చి 2, 2026 వరకు భారత్ నుండే రిమోట్ వర్క్ చేయడానికి కంపెనీ వెసులుబాటు కల్పించింది. సాధారణంగా వారానికి 5 రోజులు ఆఫీస్ నుండి పనిచేయాలనే కఠిన నిబంధన ఉన్నప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అమెజాన్ ఈ మినహాయింపును ప్రకటించింది. దీంతో వందల మంది వీసా స్టాంపింగ్ కోసం వచ్చి నిలిచిపోయి ఆందోళనలో ఉన్న ఉద్యోగులకు ఉపశమనం లభించింది.

అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎ–1దీ వీసా నిబంధనల్లో తీసుకొచ్చిన మార్పులే ఈ జాప్యానికి ప్రధాన కారణం. కొత్త నిబంధనల ప్రకారం వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ అదనపు స్క్రీనింగ్ వల్ల వీసా అపాయింట్‌మెంట్లు నెలల తరబడి ఆలస్యమవుతున్నాయి. కొన్ని చోట్ల ఈ గడువు ఏకంగా 2027 వరకు వెళ్లడంతో.. భారత్‌కు వచ్చిన అనేకమంది ఉద్యోగులు తిరిగి అమెరికా వెళ్లలేక ఇక్కడే ఉండిపోయారు.అయితే భారత్ నుండి పనిచేసే ఉద్యోగులపై అమెజాన్ కొన్ని కఠినమైన ఆంక్షలు విధించింది. రిమోట్ వర్క్ చేస్తున్న సమయంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఎలాంటి కోడింగ్ చేయకూడదని స్పష్టం చేసింది. ట్రబుల్ షూటింగ్, టెస్టింగ్ లేదా డాక్యుమెంటేషన్ వంటి పనులకు కూడా అనుమతి లేదు. అంతేకాకుండా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం, ఒప్పందాలపై సంతకాలు చేయడం, కస్టమర్లతో నేరుగా మాట్లాడటం వంటివి కూడా నిషేధించబడ్డాయి. అన్ని కీలక నిర్ణయాలు, ఫైనల్ అప్రూవల్స్ కేవలంఅమెరికాలో ఉన్న టీమ్ ద్వారా మాత్రమే జరగాలని కంపెనీ స్పష్టం చేసింది.

సాంకేతిక విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ నిబంధనలు పెద్ద సవాలుగా మారాయి. తమ పనిలో 80 శాతం కోడింగ్, టెస్టింగ్ మాత్రమే ఉంటుందని, అవి చేయకుండా ఖాళీగా ఉండటం కష్టమని ఉద్యోగులు అంటున్నారు. అయినప్పటికీ స్థానిక చట్టాలకు లోబడి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ తెలిపింది. గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు కూడా తమ ఉద్యోగులు వీసా సమస్యల రీత్యా అంతర్జాతీయ ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికాలో అత్యధికంగా హెచ్–1బి వీసాలను ఉపయోగించుకునే కంపెనీల్లో అమెజాన్ ఒకటి కావడంతో.. తాజా పరిణామాలు కంపెనీ కార్యకలాపాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# పాలు - అరటిపండు కలిపి తింటే ఏమవుతుంది?

**హైదరాబాద్ పెన్ పవర్:** పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. అరటిపండు ఎంతో శక్తినిస్తుంది.. కానీ ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిదేనా..? చాలా మంది కలిపి తింటుంటారు. కానీ ఇది హానికరం అని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఈ సూపర్ ఫుడ్ కాంబినేషన్ మీ జీర్ణవ్యవస్థను ఎలా దెబ్బతీస్తుంది? మనలో చాలా మందికి భోజనం తర్వాత అరటిపండు తినే అలవాటు ఉంటుంది. మరికొందరైతే బరువు పెరగడానికనో లేదా రుచి కోసమో బనానా మిల్క్‌షేక్‌లను ఇష్టంగా తాగుతుంటారు. పాలలో కాల్షియం, ప్రోటీన్ ఉంటే.. అరటిపండులో పొటాషియం, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. విడివిడిగా ఇవి ఎంతో మేలు చేసినప్పటికీ, వీటిని కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? ఆయుర్వేదం దీనిపై ఏమంటోంది? ఆయుర్వేదం ప్రకారం.. మనం తినే ఆహారాల మధ్య సమతుల్యత ఉండాలి. పాలు బరువైనవి, చల్లదనాన్ని ఇచ్చేవి. అరటిపండు తేలికగా అనిపించినా, జీర్ణం కావడానికి పట్టే సమయం పాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఈ రెండింటి జీర్ణక్రియ రేటు వేర్వేరుగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. పాలు, అరటిపండు కలిపి తీసుకున్నప్పుడు అవి కడుపులో పూర్తిగా జీర్ణం కాక కిణ్వ ప్రక్రియకు గురవుతాయి. దీనివల్ల..కడుపులో ఆమ్లత్వం పెరిగి అసిడిటీకి దారితీస్తుంది. అసంపూర్ణ జీర్ణక్రియ వల్ల శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలజీర్తి వంటి సమస్యలు తలెత్తుతాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాలు, అరటిపండు రెండూ శరీరంలో కఫం పెంచే స్వభావం కలవి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల సైనస్ వాపు, జలుబు, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు పెరిగే అవకాశం ఉంది. శరీరంలో పేరుకుపోయిన ఈ ఆమ్లత్వం చర్మంపై కూడా ప్రభావం చూపి చర్మ వ్యాధులకు



దారితీయవచ్చు. మీ జీర్ణవ్యవస్థ చాలా బలంగా ఉంటే ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల తక్షణమే పెద్ద సమస్యలు రాకపోవచ్చు. కానీ తరచుగా ఇలా తీసుకోవడం దీర్ఘకాలంలో అనారోగ్యానికి దారితీస్తుంది. బరువు పెరగాలనుకునే వారు లేదా మిల్క్‌షేక్ ఇష్టపడే వారు వీటిని కలిపి తీసుకునేటప్పుడు కొద్దిగా యాలకులు లేదా శొంఠి పొడిని చేర్చుకోవడం వల్ల దోషాలు తగ్గుతాయని కొందరు సూచిస్తుంటారు. అరటిపండు తిన్న తర్వాత కనీసం 20 నుండి 30 నిమిషాల గ్యాప్ ఇచ్చి పాలు తాగడం ఉత్తమమైన పద్ధతి. రుచి కంటే ఆరోగ్యం ముఖ్యం అని గుర్తించండి.

# ఒత్తిడిని చిత్తు చేసే సూపర్ మంత్రం




**హైదరాబాద్ పెన్ పవర్:** మానసిక, శారీరక ఆరోగ్యానికి ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని సైకాలజిస్టులు చెబుతున్నారు. ఒక నిర్దిష్ట సమయం, నిర్దిష్ట ప్రశాంత ప్రదేశంలో చేస్తే ఇంకా మంచిది. ప్రాణాయామం సంబంధిత గురువుల నుంచి సూచనలు తీసుకుని చేస్తే మంచి ఫలితాలుంటాయి. ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. అనేక ఆరోగ్య, మానసిక సమస్యలకు మన పూర్వీకులైన రుషులు అద్భుతమైన పరిష్కారాలను అందించారు. అందులో ఒకటి ధ్యానం. ధ్యానంలో అనేక రకాలున్నాయి. ఇవన్నీ శరీర, మానసికంగా అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం అద్భుతమైన మార్గమని చెప్పవచ్చు. ఈ ధ్యాన ప్రక్రియలో మీరు ప్రస్తుత క్షణంలో లేదా ప్రస్తుత రోజు ఏమీ ఆలోచిస్తున్నారో, అనుభూతి చెందుతున్నారో, అనుభవిస్తున్నారో దాని గురించి ధ్యానం చేస్తాం. ఇది మీ ఆలోచనలపై నియంత్రణను ఇవ్వడంతోపాటు శ్వాస, శరీరాన్ని ఉన్నత స్థితికి తీసుకొస్తుంది. ఇక, అతింద్రీయ ధ్యానంలో మనస్సు ఒక శబ్దం లేదా మంత్రంపై దృష్టి పెట్టడం ద్వారా లోతైన విశ్రాంతి స్థితిలోకి ప్రవేశిస్తుంది. ఓం లేదా ఇతర మంత్రోచ్ఛారణలతో ఇలా చేయవచ్చు. దీంతో మానసిక ప్రశాంతతతోపాటు అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ధ్యాన్ని మహర్షి మహేశ్ యోగి బోధించారు. ఈ ధ్యానం ద్వారా మనం ప్రపంచంలోని ప్రతీ దానిని ప్రేమించడం ప్రారంభిస్తాం. ఇది మీ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల నుంచి విస్తరిస్తుంది. దీంతో ఆ ప్రపంచం మిమ్మల్ని కూడా ప్రేమించడం ప్రారంభిస్తుంది. తల నుంచి కాలి వరకు శరీర భాగాలను సునిశితంగా పరిశీలించడం కూడా ఒక రకమైన ధ్యానమే. ఇవి కూడా మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల ఆందోళన, నిరాశ తగ్గుతుందని సైకాలజిస్టులు చెబుతున్నారు.

ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. ధ్యానం సంతోషకరమైన

జీవితాన్ని గడిపేందుకు మీకు సహాయపడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ధ్యానం ద్వారా శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందని అంటున్నారు. ధ్యానం మెదడు నిర్మాణంలో సానుకూల మార్పులకు కారణమవుతుందని పరిశోధకుడు జెఫ్ వారెన్ వెల్లడించారు. ధ్యానం స్వీయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ధ్యానం చేయడం వల్ల అధిక రక్తపోటును కూడా తగ్గించుకోవచ్చు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2013 నుంచి నిర్వహించిన వివిధ అధ్యయనాలు ఇదే విషయాన్ని తేల్చాయి. క్రమం తప్పకుండా ధ్యానం చేసేవారు వివిధ అనారోగ్య, మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చని చెబుతున్నాయి.

# వ్యర్థజలాలతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రోజన్ గ్యాస్ లేదా హైడ్రోజన్ బ్యాటరీల గురించి మనకు తెలిసిందే. ముఖ్యంగా ఈ గ్యాస్‌తో పరిశ్రమల్లో పెట్రోలియం శుద్ధి, లోహాల ట్రీట్‌మెంట్, ఎరువుల (అమ్మోనియా)ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ (వనస్పతి, డాల్డా వంటివి), హైడ్రోక్లోరిక్ యాసిడ్ తయారీకి, అలాగే రాకెట్లలో ఇంధనంగా ఇది ఉపయోగపడుతుంది. ఇక బ్యాటరీల విషయానికి వస్తే వీటిని హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్ అని కూడా పిలుస్తారు. అంటే ఇవి హైడ్రోజన్‌ను ఉపయోగించి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి వీటిని బ్యాటరీలు లేదా గ్యాస్ సిలిండర్ల రూపంలో కార్లు, బస్సులు, ట్రక్కులు, ఫోర్క్‌లిఫ్ట్‌లు వంటి వాహనాల్లో, అలాగే భవనాలు, డేటా సెంటర్లు, బ్యాకప్ జనరేటర్లల్లో, రైళ్లు, డ్రోన్లు, స్పేస్‌క్రాఫ్ట్‌లలో ఉపయోగిస్తారు. అంటే ఇవి క్లీన్ ఎనర్జీకి చాలా ముఖ్యమైనవి. అయితే ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తికి, దాని ఎనర్జీ వినియోగానికి లాంగ్ ప్రెసెస్‌తో పాటు ఖర్చు కూడా బాగానే ఉంటుంది. అయితే ఈ ఎనర్జీని గ్రీన్ ఎనర్జీగా మార్చడం ద్వారా తక్కువ ఎనర్జీని వినియోగించుకోవడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. వీరు తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ ఎనర్జీని ఎలా సద్వినియోగం చేసుకునే పద్ధతిని కనుగొన్నారు. నిజానికి హైడ్రోజన్ గ్యాస్‌ను 1520లో పారాసెల్సస్ కనుగొన్నప్పటి నుండి, దాని ఇంధన సామర్థ్యాన్ని గుర్తించారు, 1800లలో సర్ విలియం గ్రోవ్ మొదటి హైడ్రోజన్ బ్యాటరీని సృష్టించాడు. నేడు హైడ్రోజన్ విండ్ అండ్ సోలార్ ఎనర్జీకి ముఖ్యమైన సహాయకంగా పరిగణించబడుతోంది. ముఖ్యంగా షిప్పింగ్ అండ్ ఏవియేషన్ వంటి రంగాల్లో బ్యాటరీలు భారీగా ఉండటం



వల్ల ప్రాక్టికల్‌గా కొంత ఇబ్బందిగా ఉంటుంది. అయితే రెన్యూవబుల్ ఎనర్జీతో తయారు చేసే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖరీదైనది ఎందుకంటే దీనిని అత్యంత శుద్ధమైన నీరు అవసరం. పైగా ఫాసిల్ ఫ్యూయల్స్ నుండి తయారు చేసే గ్రే లేదా బ్లూ హైడ్రోజన్ కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలోని శాస్త్రవేత్తలు తమ కొత్త అధ్యయనంలో ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో యాసిడిఫై చేసి ఎలక్ట్రోలిసిస్‌లో ఉపయోగించవచ్చని కనుగొన్నారు. ఇది సాధారణంగా మినరల్ బిల్డప్ వల్ల ఎక్విప్‌మెంట్ డిగ్రేడ్ అవ్వకుండా చేస్తుంది. ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో ఉపయోగించే ప్రాసెస్‌లో భాగంగా ఆధునిక ఏఐ సాంకేతికతను, చాట్ బాట్లను ఉపయోగించి ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ వాటర్ ఎలక్ట్రోలైజర్‌లో పరీక్షలు చేసి, కాల్షియం అండ్ మెగ్నీషియం ఐయాన్‌లు మెంబ్రేన్‌ను బ్లాక్ చేస్తాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. కానీ యాసిడ్ బఫర్ ద్వారా ప్రోటాన్‌లు ఇతర అయాన్‌లను అధిగమించి, కండక్టివిటీని నిర్వహిస్తాయి. ఈ టెక్నిక్ ఎలక్ట్రోలైజర్ స్టెబిలిటీని 8 గంటల నుండి 300 గంటలకు పెంచింది. ఉత్పత్తి ఖర్చులను దాదాపు సగానికి తగ్గించింది. అంటే వాటర్ ట్రీట్‌మెంట్ ఖర్చులో 47% తగ్గుదల కనిపించింవది. ఎనర్జీ ఉపయోగాన్ని 62% తగ్గించింది. యాసిడ్ సిస్టమ్‌లో పూర్తిగా రీసైకిల్ అవుతుంది. వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు దాదాపు ప్రతీ పట్టణంలో ఉంటాయి కాబట్టి ఈ అప్రోచ్ హైడ్రోజన్ ఉత్పత్తికి నీటి కొరత లేకుండా చేస్తుంది.

## థైరాయిడ్ రోగులు ఈ పదార్థాలను పక్కన పెట్టండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్య అనేది చాలామందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్య. తప్పుడు జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి, పోషకాహార లోపం వల్ల ఈ గ్రంథి పనితీరు దెబ్బతింటోంది. థైరాయిడ్ హార్మోన్లు మన శరీర జీవక్రియలను నియంత్రిస్తాయి.. కాబట్టి మనం తినే ఆహారంలో చిన్న పొరపాటు జరిగినా అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నప్పుడు కేవలం మందులు వాడితే సరిపోదు.. ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. కొందరు ఆరోగ్యకరమని భావించి తినే కూరగాయలు కూడా థైరాయిడ్ ఉన్నవారికి హాని కలిగించవచ్చు. బరువు పెరగకుండా ఉండాలన్నా, హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా మీరు కొన్ని పదార్థాలకు దూరంగా ఉండటం తప్పనిసరి. మెడ భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి విడుదల చేసే ౹3, ౹4 హార్మోన్లు మన శరీర శక్తిని, బరువును నియంత్రిస్తాయి. ఈ గ్రంథి పనితీరులో తేడా వస్తే హైపోథైరాయిడిజం (తక్కువ హార్మోన్లు) లేదా హైపర్ థైరాయిడిజం (ఎక్కువ హార్మోన్లు) వంటి సమస్యలు వస్తాయి. ఈ రెండు పరిస్థితుల్లోనూ ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. రెడ్ మీట్: థైరాయిడ్ రోగులు రెడ్ మీట్‌కు దూరంగా ఉండటం మంచిది. దీనిలోని కొలెస్ట్రాల్, శాచురేటెడ్ ఫ్యాట్స్ వల్ల బరువు వేగంగా పెరుగుతారు. ఇప్పటికే థైరాయిడ్ వల్ల బరువు పెరిగే సమస్య ఉన్నవారికి ఇది మరింత ఇబ్బంది కలిగిస్తుంది. జంక్ ఫుడ్: నూనెలో వేయించిన పదార్థాలు, అతిగా కారం ఉన్న జంక్ ఫుడ్స్ హార్మోన్ల అసమతుల్యతను పెంచుతాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతాయి. గ్లూటెన్ ఆహారాలు: గోధుమలు, మైదా, ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ వల్ల థైరాయిడ్ రోగుల్లో రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. వీటి వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం శ్రేయస్కరం. కెఫిన్ – ఆల్కహాల్: అధికంగా టీ, కాఫీలు తాగడం లేదా మద్యం సేవించడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు మందగిస్తుంది. అంతేకాకుండా మీరు వాడే మందుల ప్రభావాన్ని కూడా ఇవి తగ్గిస్తాయి. కొన్ని కూరగాయలు – సోయా: క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి వంటి కూరగాయలు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో ఆటంకం కలిగిస్తాయి. అలాగే సోయా ఉత్పత్తులు కూడా హార్మోన్ల ప్రక్రియపై ప్రభావం చూపుతాయి. డాక్టర్ సలహా లేకుండా వీటిని ఆహారంలో చేర్చుకోకపోవడం ఉత్తమం.

## శిశువుల ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి



**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు తీసుకునే చిన్నపాటి అజాగ్రత్తలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఏడాదిలోపు వయసున్న పిల్లలకు తేనెను తినిపించడం అస్సలు మంచిది కాదు. తేనెలో ఉండే క్లోస్ట్రిడియం బొట్యులిజం అనే బ్యాక్టీరియా వల్ల శిశువులకు 'బొట్యులిజం' అనే ప్రమాదకరమైన వ్యాధి వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల పిల్లల్లో చూపు మందగించడం, విపరీతమైన అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి, ఇది వారి ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాల విషయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరం. పాశ్చరైజేషన్ చేయని పాలు, అపరిశుభ్రమైన జ్యూసులు మరియు పచ్చి పాలు కలిసిన పెరుగులో 'ఈ.కొలి' వంటి బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఇవి పిల్లల జీర్ణవ్యవస్థను దెబ్బతీసి తీవ్రమైన విరేచనాలు, కడుపునొప్పి మరియు వాంతులకు కారణమవుతాయి. దీనివల్ల శిశువులు త్వరగా శక్తిని కోల్పోవడమే కాకుండా, ఊహించని విధంగా బరువు తగ్గిపోయి శారీరకంగా బలహీనపడతారు. పిల్లలకు చిన్నతనం నుండే రుచులను అలవాటు చేసే క్రమంలో ఉప్పు, చక్కెరలను అధికంగా వాడకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అతిగా స్వీట్లు ఇవ్వడం వల్ల చిన్నారుల్లో ఊబకాయం పెరగడమే కాకుండా, భవిష్యత్తులో దంత సమస్యలు మరియు మధుమేహం వచ్చే ముప్పు ఉంటుంది. అలాగే ఉప్పు ఎక్కువగా ఇవ్వడం వల్ల వారి లేత మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఏడాది లోపు పిల్లల ఆహారంలో ఉప్పు, చక్కెరలను వీలైనంత వరకు పరిమితం చేయడం లేదా పూర్తిగా నివారించడం ఉత్తమం. చిన్నారులకు ఘనాహారం అలవాటు చేసేటప్పుడు పీచు పదార్థాలు, విటమిన్లు ఎక్కువగా ఉండే సహజ ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, నిల్వ ఉంచిన జ్యూసుల కంటే ఇంట్లో తయారు చేసిన తాజా ఆహారం ఎంతో సురక్షితం. ప్రతిరోజూ ఆహారం ఇచ్చే ముందు చేతులను శుభ్రంగా కడగడం మరియు పాత్రలను వేడి నీటితో శుభ్రం చేయడం వల్ల ఇన్ఫెక్షన్ల భయం ఉండదు. పిల్లల ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం అవగాహన కలిగి ఉండటం వల్ల వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చు.

## బరువు తగ్గాలని డైట్ చేస్తున్నారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500–1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. బరువు తగ్గాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. కానీ చాలామంది త్వరగా తగ్గాలనే ఆత్రంలో శరీరాన్ని శిక్షిస్తారు. రోజుకు 500–1000 క్యాలరీలు తినడం, జిమ్‌లో చచ్చేలా వర్కౌట్, రాత్రిపూట ఆకలితో కళ్లు పడుకోవడం.. ఇవన్నీ మొదట్లో ఫలితాలు చూపిస్తాయి. కానీ చివరికి అలసట, కోపం, హార్మోన్ల గందరగోళం, మళ్లీ బరువు పెరగడం తప్ప శాశ్వత ఫలితం కనిపించదు. క్యాలరీ డెఫిసిట్ పేరుతో చాలా మంది క్రాష్ డైట్ చేస్తున్నారు తప్ప, ఆరోగ్యకరమైన డెఫిసిట్‌లో లేరు. కొవ్వు తగ్గడానికి అతి ముఖ్యమైన శాస్త్రీయ పద్ధతి క్యాలరీ డెఫిసిట్.ఒక వ్యక్తి శరీరం రోజులో ఖర్చు చేసే క్యాలరీల కంటే తక్కువ క్యాలరీలు ఆహారం ద్వారా తీసుకుంటే, శరీరం నిల్వ ఉన్న కొవ్వును శక్తి కోసం వినియోగించుకుంటుంది. దీన్నే క్యాలరీ డెఫిసిట్ అంటారు. అయితే, ఈ డెఫిసిట్ ఆరోగ్యకరంగా, స్థిరంగా ఉండాలి. లేదంటే శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. శరీర బరువు వారానికి 0.4 నుంచి 0.9 కేజీల మధ్య తగ్గితే మంచిదే. రోజుకూ1 కేజీ హెచ్చుతగ్గులు వచ్చినా భయపడాల్సిన పని లేదు. నీరు, గ్లైకోజెన్, మలినాల వల్ల వస్తాయి. 3–4 వారాల తర్వాత కూడా ఇదే క్రమంలో బరువు తగ్గితే మీరు పాటించే డైట్? సరైనదే. మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య 3–4 గంటలకు సమయంలో కడుపులో ఆకలి తెలుస్తుంది. ఇది సహజం, అలా జరిగితే శరీరం నిల్వ ఉన్న కొవ్వును వాడుతోందని సంకేతం. కానీ చేతులు వణుకడం, తలతిరగడం, చిరాకు, లేదా ఏదైనా తినకపోతే చచ్చిపోతాను అనిపిస్తే డెఫిసిట్ చాలా ఎక్కువైందని అర్థం. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆఫీసు పని, వ్యాయామం, పిల్లలతో ఆటలు అన్నీ సాఫీగా చేయగలగాలి. మధ్యాహ్నం 3 గంటలకే కళ్లు మూసుకుపోతున్నాయి అనిపిస్తే కార్బ్స్ లేదా శరీరానికి క్యాలరీలు తక్కువయ్యాయని గ్రహించాలి.శరీర బరువులో 5–10 తేడా కనిపించవచ్చు, కానీ 3–4 వారాల్లోనే మళ్లీ పైకి వెళ్లాలి. ఒక్కసారిగా 20–30 బలం తగ్గితే కావాల్సిన దానికంటే తక్కువ తింటున్నారు అని గ్రహించాలి.

# న్యూజిలాండ్ తో వన్డే సిరీస్.. ఈ ఐదుగురు జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తారా.?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా న్యూ ఇయర్ లో న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ కు రెడీ అవుతోంది. ఇందులో భాగంగా జనవరి 11న గుజరాత్ వడోదరలోని కోటంబి స్టేడియంలో న్యూజిలాండ్‌తో మొదటి వన్డే ఆడనుంది. ఈ సిరీస్ కోసం జనవరి 3న బీసీసీఐ సెలెక్టర్లు ఈ న్యూ ఇయర్ లో తొలి హోమ్ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించనున్నారు.

అయితే ఈ వన్డే సిరీస్ లోకి కీలక టీమిండియా కీలక ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఐదుగురి ఆటగాళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో శుభ్ మన్ గిల్, మహమ్మద్ షమీ,అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్,మహ్మద్ సిరాజ్ వీళ్లు జట్టులోకి వచ్చే అవకాశాలున్నట్లు క్రికెటర్ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. న్యూజిలాండ్ సిరీస్ సమయంలో శుభ్‌మన్ గిల్ భారత్ తరఫున వన్డే రీ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. మెడ గాయం కారణంగా నవంబర్- డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి వన్డే సిరీస్‌కు గిల్ దూరమయ్యాడు. శుభ్ మన్ అక్టోబర్ 4, 2025న టీమిండియాకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ సిరీస్ కు కూడా కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. మహమ్మద్ షమీ కూడా చివరిసారిగా మార్చి 9న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ సందర్భంగా మెన్ ఇన్ బ్లూ తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. వన్డే ప్రపంచ కప్ చరిత్రలో భారత తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అయిన షమీ- .. ఇప్పటివరకు ఆడిన 108 వన్డేల్లో 206 వికెట్లు తీశాడు.అక్షర్ పటేల్ కు 2025లో జరిగిన దక్షిణాఫ్రికా సిరీస్‌కు జట్టులో చోటు దక్కలేదు. ఈ సారి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది .వన్డేల్లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న అక్షర్, స్వదేశీ సిరీస్ కోసం వాషింగ్టన్ సుందర్ స్థానంలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇక మరో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ రెండు సంవత్సరాల తర్వాత భారత్ తరపున వన్డే రీ ఎంట్రీ చేయబోతున్నట్లు సమాచారం.ఇషాన్ చివరిసారిగా అక్టోబర్ 11, 2023న ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ తరఫున ఆడాడు. రిషబ్ పంత్ స్థానంలో భారత జట్టు రెండవ వికెట్ కీపర్-బ్యాటర్‌గా అతను బరిలోకి దిగే అవకాశం ఉంది.న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను కూడా తీసుకునే అవకాశం ఉంది.సిరాజ్ చివరిసారిగా 2025 అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్ ఆడాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌కు అతన్ని పక్కన పెట్టారు.

# మెగా గేమ్స్ జోష్.. వరల్డ్ కప్స్ కిక్.. కిక్కిరిసిన స్పోర్టింగ్ ఈవెంట్లతో 2026 రెడీ !



**హైదరాబాద్ పెన్ పవర్:** మన జనం మెచ్చిన క్రికెట్‌లో వన్డే వరల్డ్ కప్, చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లు అందిస్తూ.. మరెన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షిగా నిలిచిన 2025 ముగిసింది. ప్రపంచ క్రీడా యవనికపై ఇండియా మళ్లీ తనదైన ముద్ర వేసేందుకు ఇంకో ఏడాది సిద్ధమైంది. 2025 విజయాల స్ఫూర్తితో 2026లో ముచ్చటగా మూడు క్రికెట్ వరల్డ్ కప్‌లు, మల్టీ స్పోర్టింగ్ ఈవెంట్స్ కామన్వెల్త్, ఆసియా గేమ్స్ సంగ్రామం.. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించే కీలక ఘట్టాలతో కొత్త స్పోర్ట్స్ క్యాలెండర్ కిక్కిరిసిపోయింది. వీటికి తోడు ఫిఫా వరల్డ్ కప్ సాకర్ ఫ్యాన్స్‌కు కిక్ ఇవ్వనుంది. క్రికెట్ గ్రౌండ్ నుంచి చెస్ బోర్డు వరకు, అథ్లెటిక్స్ ట్రాక్ నుంచి హాకీ టర్ఫ్ వరకు మన క్రీడాకారులు అగ్నిపరీక్షను ఎదుర్కోబోతుండగా.. ఈ ఏడాది జరిగే ముఖ్యమైన స్పోర్టింగ్ ఈవెంట్లపై ఓ లుక్కేద్దాం.

### క్రికెట్ వరల్డ్ కప్స్ తీన్ మార్

ఈ ఏడాది ఆరంభమే క్రికెట్ అభిమానులకు పండుగలా ఉండబోతోంది. తొలి మూడు నెలల్లోనే రెండు సహా మొత్తంగా మూడు వరల్డ్ కప్స్ క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించనున్నాయి. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే , నమీబియా వేదికగా అండర్ 19 వన్డే వరల్డ్ కప్ జరగనుంది. వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే వంటి యువ సంచలనాలు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అసలైన కిక్ ఫిబ్రవరిలో షురూ అవుతుంది. స్వదేశంలో ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని ఇండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది. శ్రీలంక కూడా ఆతిథ్యం ఇస్తున్న టోర్నీలో టీమిండియా టైటిల్‌ను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. జూన్‌లో ఇంగ్లండ్ వేదికగా జరిగే విమెన్స్ టీ20 వరల్డ్ కప్ లో హర్మన్‌ప్రీత్ సేన మరో కప్‌ను ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. గతేడాది వన్డే వరల్డ్ కప్ గెలిచిన ఊపులో ఉన్న అమ్మాయిల జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక విమెన్స్ ప్రీమియర్ లీగ్ హంగామా జనవరి 9 నుంచే మొదలవనుండగా.. సమ్మర్ క్రికెట్ కార్నివాల్ ఐపీఎల్ మార్చి 26న మొదలై మే 31 వరకు సందడి చేయనుంది.

అండర్-19 వన్డే వరల్డ్ కప్
(జనవరి 15 - ఫిబ్రవరి 6 జింబాబ్వే, నమీబియా)

మెన్స్ టీ20 వరల్డ్ కప్
(ఫిబ్రవరి 7- మార్చి 8 ఇండియా, శ్రీలంక)

విమెన్స్ టీ20 వరల్డ్ కప్
(జూన్ 12-జులై 5: ఇంగ్లండ్)

కళ తప్పిన కామన్వెల్త్ గేమ్స్..

**(జూలై 23- ఆగస్టు 2: గ్లాస్గో)**

ఈ ఏడాది రెండు మెగా కాంటినెంటల్ ఈవెంట్లకు వేదిక కానుంది. అందులో మొదటి కామన్వెల్త్ గేమ్స్. జులై 23 నుంచి ఆగస్టు 2 వరకు గ్లాస్గోలో పోటీలు జరుగుతాయి. గతంతో పోలిస్తే అతి తక్కువ క్రీడలు ఉండటంతో ఈసారి కామన్వెల్త్ కళ తప్పింది. బడ్జెట్ కారణాల రీత్యా షూటింగ్, రెజ్లింగ్ వంటి క్రీడలను తొలగించడంతో ఇండియాకు నిరాశ కలిగించే విషయమే అయినా, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో పతకాలు సాధించాలని మన అథ్లెట్లు చూస్తున్నారు.

అగ్రరాజ్యంలో సాకర్ మహా సంగ్రామం

**ఫిఫా వరల్డ్ కప్ ( జూన్ 11-జులై 19:**
అమెరికా, కెనడా, మెక్సికో)

నాలుగేండ్లకోసారి సాకర్ అభిమానులను ఉర్రూతలూగించే ఫిపా వరల్డ్ కప్ కు ఈసారి అగ్రరాజ్యం అమెరికా ఆతిథ్యం ఇవ్వనుండటం మరింత స్పెషల్‌గా మారింది.. యూఎస్‌ఏతో పాటు కెనడా, మెక్సికోలోని 16 సిటీల్లో జరిగే మెగా టోర్నీలో ప్రపంచంలోని 48 అత్యుత్తమ జట్లు తలపడనున్నాయి.

**ఆసియా గేమ్స్‌పై అంచనాలు**

**(సెప్టెంబర్ 19- అక్టోబర్: జపాన్)**

కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన వెంటనే ఆసియా గేమ్స్‌పై ఇండియా ఫోకస్ పెట్టనుంది. ఈ పోటీలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరగనున్నాయి. ఈ గేమ్స్ 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించడానికి అత్యంత కీలకం కానున్నాయి. హాకీలో స్వర్ణం గెలిచిన జట్టు నేరుగా లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది.

**కాండిడేట్స్ చెస్ (మార్చి 28-ఏప్రిల్16: సైప్రస్)**

ప్రస్తుతం వరల్డ్ చాంపియన్‌గా ఉన్న గుకేశ్‌కు సవాలు విసిరే వారిని క్యాండిడేట్స్ టోర్నీ నిర్ణయిస్తుంది. ఇండియా నుంచి ఓపెన్‌లో ప్రజ్ఞానంద, విమెన్స్‌లో వైశాలి, కోనేరు హంపి ఇందులో పాల్గొంటారు. సెప్టెంబర్ లో తాష్కెంట్ వేదికగా చెస్ ఒలింపియాడ్ (46వ ఎడిషన్), డిసెంబర్‌లో వరల్డ్ చాంపియన్‌షిప్ కూడా చెస్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాయి.

**హాకీ వరల్డ్ కప్**

ఆగస్టు 14 -30: బెల్జియం, నెదర్లాండ్స్

మెన్స్, విమెన్స్ హాకీ వరల్డ్ కప్ బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరుగుతుంది. ఆసియా కప్ గెలిచి ఇప్పటికే ఈ టోర్నీకి అర్హత సాధించిన ఇండియా మెన్స్ జట్టుతో పాటు, మార్చిలో జరిగే క్వాలిఫయర్స్ ద్వారా విమెన్స్ జట్టు కూడా బెర్త్ ఖరారు చేసుకోవాలని చూస్తోంది.

**వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్**

(ఆగస్టు 17 23: న్యూఢిల్లీ)

ప్రతిష్టాత్మక వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌కు ఇండియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఆగస్టు 17 నుంచి 23 వరకు న్యూఢిల్లీలో ఈ టోర్నీ జరుగుతుంది. సొంతగడ్డపై మన షట్లర్లు సత్తా చాటే అవకాశం ఉంది.



సొగసైన చీర ఫోటోషూట్ లో బాంధవి శ్రీధర్ స్టన్స్

# పర్సనల్ ర్యాంకింగ్స్‌లో టాప్ బెస్ట్ మూవీస్ ఇవే!



2025 ముగిసింది.. కొత్త ఏడాదిలోకి ప్రవేస్తున్నాం. ఈ ఏడాది చాలా వరకు క్రేజీ సినిమాలు, భారీ బడ్జెట్ మూవీస్‌తో పాటు కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు, బడ్జెట్ చిత్రాలు దేశ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో కొన్ని సూపర్ హిట్‌లుగా నిలిస్తే మరికొన్ని పరాజయాల్ని చవిచూశాయి. ఓవరాల్‌గా అత్యధిక శాతం సినిమాలు నిరాశపరిచినా కొన్ని సినిమాలు మాత్రం హార్ట్ ని టచ్ చేశాయి. భారీ వసూళ్లని రాబట్టి బాక్సాఫీస్ ని షేక్ చేశాయి. వ్యక్తిగత ర్యాంకింగ్స్‌లో టాప్ బెస్ట్ మూవీస్‌గా నిలిచాయి. బాలీవుడ్‌లో జాన్ అబ్రహం, సాదియా ఖతీబ్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ -ది డిప్లొమాట్-. శివం నాయర్ దర్శకత్వం వహించారు. బలవంతపు వివాహం తరువాత పాకిస్థాన్‌లో చిక్కుకున్న భారతీయ మహిళ ఉజ్మా అహ్మద్ జీవిత కథ ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇదొక పొలిటికల్ థ్రిల్లర్ డ్రామా. పాక్‌లో చిక్కుకున్న మహిళ ఉజ్మా అహ్మద్‌ని దౌత్యవేత్త జెపీ సింగ్ ఎలా ఆమెకు అండగా నిలిచాడు. తనని రక్షించి ఎలా ఇండియాకు తిరిగి తీసుకొచ్చాడనే కథతో రూపొందిన సినిమా ఇది. రియల్ లైఫ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. రిషబ్‌శెట్టి కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందిన కన్నడ మూవీ -కాంతార చాప్టర్ 1-.తొలి భాగం సైలెంట్‌గా విడుదలై ఐదు భాషల్లో సంచలనం సృష్టించడం, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టడంతో ప్రీక్వెల్‌గా వచ్చిన -కాంతార చాప్టర్ 1-పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఫస్ట్ పార్ట్‌కు మించి గ్రాండ్ స్కేల్ మేకింగ్, అబ్బుర పరిచే సన్నివేశాలు, షాకింగ్ క్లైమాక్స్‌తో సినిమా టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. డివోషనల్ టచ్‌తో పీరియాడిక్ ఫీల్‌ని కలిగించడంతో ప్రతీ ఒక్కరు ఈ మూవీని లైక్ చేశారు.స్టోలెన్ హిందీతో రూపొందిన ఓ సర్వైవల్ థ్రిల్లర్. దీనికి కరణ్ తేజ్ పాల్ దర్శకత్వం వహించాడు. అభిషేక్ బెనర్జీ కీలక పాత్రలో నటించాడు. ఇద్దరు సోదరులు చిన్న పిల్లల కిడ్నాప్ వ్యవహారంలో చిక్కుకోవడంతో వారి జీవితాల్లో పెను సవాళ్లు ఎదురవుతాయి. దాని నుంచి వారు ఎలా బయటపడ్డారు అన్నదే ఈ మూవీ అసలు కథ. రియల్ ఇన్సి డెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకుని చేసిన మూవీ ఆసక్తికరమైన మలుపులతో సాగుతూ సగటుప్రేక్షకుడిని వెంటాడుతుంది. ఇదే తరహాలో క్రైమ్ స్టోరీ నేపథ్యంలో సాగే కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన మూవీ -కోర్ట్-. నేచురల్ స్టార్ నాని దీన్ని నిర్మించాడు. శివాజీ, రోహిణి, శుభలేఖ సుధాకర్ మినహా అంతా కొత్త వారితో చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక ప్రేమ జంటని విడదీయడం కోసం పోక్సో చట్టంతో అమ్మాయి బంధువు ఆడిన గేమ్ నేపథ్యంలో ఈ సినిమాని ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు. అత్యంత తక్కువ బడ్జెట్‌తో చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 50 కోట్ల మేర వసూళ్లని రాబట్టిందంటే ఏ స్థాయిలో ప్రేక్షకుల్లో అటెన్షన్‌ని క్రియేట్ చేసిందో అర్థం చేసుకోవచ్చు.ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షూట్, చైనీస్ యానిమేషన్ మూవీ నే ఝా 2, హాలీవుడ్ హీరో బ్రాడ్ పీట్ నటించిన ఎఫ్1 స్పోర్ట్స్ డ్రామా, గ్రాఫిక్స్ ప్రధానంగా సాగిన డివోషనల్ యానిమేషన్ మూవీ, యంగేజ్ లవ్ డ్రామా లిటిల్ హార్ట్స్, స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమాల్లో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్న -ధురంధర్- ఈ ఏడాది విడుదలైన సినిమాల్లో పర్సనల్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచాయి. ఇక కేసరి చాప్టర్ 2, చావా, కుబేర, రైడ్ 2, కాల్, ఎలవన్ చిత్రాలు కూడా మంచి ఇంపాక్ట్‌ని కలిగించాయి.



ప్రియాంక ఖోల్గడే వైట్ ఫ్లోరల్ డ్రెస్‌లో అద్భుతంగా ఉంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965